www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | శుక్రవారం 09, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 229 | పేజీలు: 08 | వెల: 5/-



2 లో.

## రానున్న సంక్రాంతి సెలవుల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



"పేదలకు ఆర్థిక భద్రత కల్పించడానికి ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మొదట అమలు చేసింది తెలుగు రాష్ట్రాలే. ఉపాధి హామీ చట్టం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వలసలు తగ్గిపోయాయి. ఉపాధి హామీని రద్దు చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో వలసలు పెరుగుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు పెరిగితే కార్పొరేట్ కంపెనీలకు చవకగా కార్మికులు దొరుకుతారు. కార్పొరేట్ కంపెనీలు ఉపాధి హామీ చట్టాన్ని రూపుమాపే కుట్ర చేస్తున్నాయి."

- రేవంత్ రెడ్డి, సీఎం

# ఉపాధి పథకం రద్దు.. దుర్మార్గ చర్య


- ఉపాధి హామీని రద్దు చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో వలసలు పెరుగుతాయి
- మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పు వెనక ప్రధాని నరేంద్ర మోదీ కుట్ర ఉందన్న రేవంత్ రెడ్డి
- గాంధీభవన్‌లో పీసీసీ, పీఏసీ విస్తృతస్థాయి సమావేశం
- పేదల పొట్టకొట్టే యత్నం చేసిన మోడీ
- అధికారం ఉందని మోడీ ఇష్టారీతి నిర్ణయాలు
- ఉపాధితో పేదరిక నిర్మూలనకు అడుగులు
- పంచాయితీ ఎన్నికల మాదిరే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం
- కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

హైదరాబాద్,జనవరి8 (వార్త వేదిక సూర్య):

పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మారుస్తారా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం అని అన్నారు. మెజారిటీ ఉందని చట్టసభలను వినియోగించి పేదలను అణచివేస్తామంటే కుదరదు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయమిదని అన్నారు. ఈ పథకంతో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. 2024 ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని భాజపా నేతలు ప్రచారం చేశారు. అన్ని సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్నే మార్చేసేవారు. తద్వారా పేదల హక్కులను కాలరాయాలని చూశారు. కార్పొరేట్లకు దేశాన్ని మిగతా 2లో..

## భారత్‌పై పేలనున్న మరో బాంబ్..!

- ఏకంగా 500 శాతం సుంకాల వింధింపునకు ట్రంప్ రెడీ
- బిల్లును సిద్ధం చేసిన అమెరికా



వాషింగ్టన్,జనవరి8(వార్త వేదిక సూర్య):

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై ఏకంగా 500 శాతం సుంకాలు విధించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయంపై రిపబ్లికన్ సెనెటర్ లిన్స్ మిగతా 2లో..



## బాగున్నారా..అమ్మ!

- రాష్ట్ర మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ పలకరింపు ..
- ఇంటికి వచ్చిన అతిథులకు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కేసీఆర్ సాదర ఆహ్వానం
- అతిథి మర్యాదలతో, పసుపు కుంకుమలు చీర, తాంబూలాలతో ఆడబిడ్డలకు సంప్రదాయ సత్కారం

హైదరాబాద్,జనవరి8(వార్త వేదిక సూర్య):

తన ఇంటికి వచ్చిన రాష్ట్ర మహిళా మంత్రులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే. చంద్ర శేఖర్ రావు ఆత్మీయ ఆహ్వానం పలికారు. రాష్ట్ర దేవదాయ ధర్మదాయ మరియు అటవీ శాఖ మిగతా 2లో..

## మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం

- మరోమారు ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు
- ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు ప్లాన్
- ఫిబ్రవరి 3 నుంచి 9 వరకు సభల నిర్వహణ
- సభల నిర్వహణ బాధ్యత మంత్రి పొంగులేటికి అప్పగింత




హైదరాబాద్,జనవరి8(వార్త వేదిక సూర్య):

రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు మిగతా 2లో..

## రేవంత్ రెడ్డికి సిగ్గుండాలి

- కాంగ్రెస్ అనే పదంలో భారతీయత లేదు
- అది బ్రిటీషోళ్లు పెట్టిన పార్టీ
- SIR ప్రక్రియపై తప్పుడు ప్రచారం
- రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఇదే అంశంపై ఎనిమిది మంది ఎంపీలను రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి
- బీజేపీ శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్,జనవరి8(వార్త వేదిక సూర్య):సీఎం కుర్చీని కాపాడుకునేందుకు, రాహుల్ గాంధీకి దగ్గరై కాంగ్రెస్ హైకమాండ్ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆశతోనే సీఎం రేవంత్ రెడ్డి అదే పనిగా ఉపాధి హామీ పథకాన్ని VB - G RAM G చట్టంగా బలోపేతం చేసిన కేంద్రాన్ని తప్పుపడుతున్నారు.


కేంద్రంలో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారనే అదే తప్పుడు ప్రచారంతో కాంగ్రెస్ మహారాష్ట్ర, ఢిల్లీ, బీహార్ వంటి రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల మిగతా 2లో..

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మొదటి విడతలో బాలికలకు ప్రాధాన్యం

- రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం అందజేతపై కసరత్తు
- వచ్చే విద్యా సంవత్సరం ఆరంభానికి నగరంలో నూతన పాఠశాలలు
- ప్రస్తుత, భవిష్యత్ అవసరాలకు తగినట్లు సిలబస్
- విద్యా శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



2 లో..



## కువైట్‌లో మాదక ద్రవ్యాల సరఫరా

- ఇద్దరు భారతీయులకు మరణశిక్ష

న్యూఢిల్లీ,జనవరి8(వార్త వేదిక సూర్య):

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసులో కువైట్‌లోని ఓ న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. మాదక ద్రవ్యాలతో పట్టుబడిన ఇద్దరు భారతీయులను దోషులుగా తేల్చి, మరణశిక్ష విధించింది. మిగతా 2లో..



## ఐడిటిఆర్ ఏర్పాటు చేయాలి

- కేంద్ర మంత్రి గడ్కరీకి విజ్ఞప్తి చేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల రవాణా మంత్రులతో రవాణా అభివృద్ధి మండలి 43వ సమావేశం

ఢిల్లీ, జనవరి8(వార్త వేదిక సూర్య):

హైదరాబాద్ నగరంలో ఓఆర్ఆర్ పరిధిలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ తీసుకుంది. ఇందులో భాగంగా ఓ ఆర్ ఆర్ పరిధిలో కేవలం ఎలక్ట్రిక్ వాహనాలు మాత్రమే నడిచే విధంగా మొదట ఆర్టీసీ బస్సులను పూర్తిస్థాయిలో ఎలక్ట్రిక్ బస్సులు నడపనున్నాము. మిగతా 2లో..

## కృష్ణా జలాలపై పదేపదే రాజకీయాలు

- పాలమూరు-రంగారెడ్డికి విభజన చట్టంలో ప్రతిపాదన ఏదీ..?
- పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తోడితే కేసీఆర్ ఏం చేశారు
- కేసీఆర్ 229 టిఎంసిలు చాలని సంతకం పెట్టలేదా?
- బేసిన్లు లేవు.. భేషజాలు లేవన్నదే కేసీఆర్
- జగన్‌తో కలసి ఏం మాట్లాడారో బయటపెట్టాలి
- ఆనాడు మేం నిలదీస్తే విమర్శలు చేశారు
- మీడియా సమావేశంలో బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు



కరీంనగర్, జనవరి8(వార్త వేదిక సూర్య):

కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టీఎంసీలు రావాల్సి ఉంటే.. 299 టీఎంసీలకే ఆయన ఎందుకు అంగీకారం తెలిపారని ప్రశ్నించారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించినప్పుడు ఎవరూ స్పందించలేదన్నారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని మండిపడ్డారు.. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను పూర్తిగా వాడుకోలేదు. అవసరం ఉన్నప్పటికీ వినియోగించుకోలేదు. అప్పటికే నిర్మాణంలో ఉన్నవాటికి అభ్యంతరం చెప్పొద్దని ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది. ఆ చట్టంలో పాలమూరు-రంగారెడ్డికి పేరే లేదు. పోతిరెడ్డిపాడు ద్వారా 4 టీఎంసీల నీటిని ఏపీకి తరలించారు. దీన్ని గతంలో అడ్డుకోలేదు. కాంగ్రెస్, కేసీఆర్ చేసిన మోసాలు చూస్తే నాకు ఆశ్చర్యం వేసిందని బండి సంజయ్ అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి, కృష్ణా జలాల విషయంలో రెండు రాష్ట్రాల్లో చర్చ జరుగుతుంది.. ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామా ఆడుతున్నారని కేంద్ర మంత్రి మిగతా 2లో..



## గాంధీ కుటుంబాన్ని తిట్టిన రేవంత్‌ను దమ్ముంటే నిలదీయండి

- రాహుల్ పై తాను చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందన
- రేవంత్ రెడ్డి చేసిన దూషణలను మరిచిపోయి మా మీదే మాటలు?
- కాంగ్రెస్ కు చేతకాక రాహుల్, సోనియా గాంధీలను తిట్టిన రేవంత్‌నే సీఎం చేసుకున్నారు రాహుల్ గాంధీని 'ముద్దపప్పు' అన్నది రేవంత్‌నే ..నేను రిపీట్ చేశా
- రాహుల్ గాంధీపై రేవంత్ చేసిన దూషణలు మర్చిపోయి? మాపై మాట్లాడడం ఏమిటి?
- రేవంత్ రెడ్డి సోనియాను బలిదేవత అన్నది నిజం కాదా?
- దమ్ముంటే రేవంత్ ను నిలదీయండి
- శేర్లింగంపల్లి లో ద్రోహం చేసిన ఎమ్మెల్యే గాంధీ అమ్ముడుపోయాడు
- కాంగ్రెస్ నేతలపై కేటీఆర్ ఫైర్

2 లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# బాగున్నారా..అమ్మ!

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి కొండా సురేఖ., రాష్ట్ర పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల., మంత్రి దనసరి సీతక్క గురువారం ఎర్రవెల్లి నివాసంలో ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్‌ని మర్యాద పూర్వకంగా కలిసారు.

మరికొద్ది రోజుల్లో, మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కానున్న సందర్భంగా, జాతరను సందర్శించాల్సిం దిగా కోరుతూ కేసీఆర్‌ని ప్రభుత్వం తరపున వారు ఆహ్వానించారు. ఈ సందర్భంగా, శాలువాకప్పి ఆహ్వాన పత్రికను అందజేసిన మంత్రులు కేసీఆర్‌కి మేడారం ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా... తన ఇంటికి వచ్చిన ఆడబిడ్డలను ఆత్మీయంగా పలకరించి సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్ శోభమ్మ దంపతులు, వారిని పసుపు కుంకుమ వస్త్రాలు, తాంబులాలతో సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. కేసీఆర్ దంపతులు అందించిన తేనీటి విందు స్వీకరించిన మహిళా మంత్రులు, కాసేపు పరస్పర యోగక్షేమాలు, ఇష్టాగోష్టి అనంతరం మంత్రులు తిరుగు ప్రయాణం అయ్యారు. కాగా ... తొలుత, ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మహిళా మంత్రులకు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, సాదర ఆహ్వానం పలికారు.

# భారత్‌పై పేలనున్న మరో బాంబ్..!

(మొదటి పేజీ తరువాయి)

గ్రాహం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ట్రంప్‌తో జరిగిన భేటీలో పలు కీలక విషయాల గురించి చర్చలు జరిపినట్టు తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనుందని వెల్లడించారు. ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తున్న దారుణాలకు రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా బిల్లు ప్రకారం ఆయా దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారం అమెరికాకు ఉంటుందని గ్రాహం తెలిపారు బిల్లు ఆమోదం పొందితే రష్యా నుంచి ఇతర దేశాలు చమురు కొనడం తగ్గుతుందని లిన్స్ గ్రాహం ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొంటున్న దేశాల్లో ప్రస్తుతం చైనా మొదటి స్థానంలోనూ, భారత్ రెండో స్థానంలోనూ ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపించడానికి ట్రంప్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే భారత ఉత్పత్తులపై 50 శాతం సంకాలు విధించారు. అయినా భారత్ మాత్రం రష్యా నుంచి చవకగా వస్తున్న చమురును కొనుగోలు చేస్తూనే ఉంది. అందుకే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యాపై బెదిరింపులకు దిగారు. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై టారిఫ్‌లను విధించేందుకు సిద్ధమయ్యారు. ద్వైపాక్షిక రష్యా ఆంక్షల బిల్లుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు రిపబ్లికన్ సెనెటర్ లిండ్సే గ్రాహం పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోలు చేసినందుకు వాణిజ్య భాగస్వాములైన భారత్, చైనా, బ్రెజిల్‌లపై జరిమానా విధించేందుకు ఈ బిల్లును వినియోగించనున్నారు. గ్రాహం-బ్లూమెంటల్ బిల్లు ఆమోదం పొందితే, రష్యా చమురు లేదా యురేనియంను కొనుగోలు చేస్తున్న దేశాలపై 500శాతం వరకు సుంకాలు విధించడానికి అధ్యక్షుడికి అనుమతి లభిస్తుంది. బుధవారం వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశమయ్యానని గ్రాహం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ నెలల తరబడి చర్చిస్తున్న బిల్లుకు తన మద్దతు తెలిపారని అన్నారు. వైట్‌హౌస్ సీనియర్ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ధృవీకరించారు. వచ్చే వారం ప్రారంభంలో ఓటింగ్ జరగవచ్చని గ్రాహం అన్నారు. ఈ బిల్లుని హౌస్ ఆమోదిస్తే, ప్రస్తుతం పరిశీలిస్తున్న స్కేల్-బ్యాక్డ్ ప్రభుత్వ నిధుల ప్యాకేజీని వచ్చే వారం సెనెట్ చేపట్టనుంది.అంటే రష్యాపై ఆర్థికంగా ఒత్తిడి విధించేందుకు రూపొందించింది. గతంలో ఈ బిల్లులో కొన్ని సవరణలు చేపట్టాలని వైట్‌హౌస్ సూచించింది.

# కువైట్‌లో మాదక ద్రవ్యాల సరఫరా

(మొదటి పేజీ తరువాయి)

అయితే, వారిద్దరు భారత్‌లో ఏ ప్రాంతానికి చెందిన వారనే విషయంపై స్పష్టత లేదు. దేశంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించిన కువైట్ అంతర్గత వ్యవహారాల శాఖ ఇటీవల ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. ఇందులో భాగంగా కైఫాన్, షువైఖ్ ప్రాంతాల్లో నిఘా పెట్టిన డ్రగ్ కంట్రోల్ అధికారులు.. ఇద్దరు భారతీయులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 14 కిలోల హెరాయిన్, 8 కిలోల మెథాంఫెటమైన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు అంతర్జాతీయ డ్రగ్స్ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్నట్లు దర్యాప్తులో తేలినట్లు సమాచారం. వీటికి సంబంధించిన ఆధారాలను ప్రాసిక్యూటర్లు కోర్టులో ప్రవేశపెట్టగా.. దోషులకు మరణశిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు చెప్పింది.

## గాంధీ కుటుంబాన్ని తిట్టిన రేవంత్‌ను దమ్ముంటే నిలదీయండి

హైదరాబాద్,జనవరి8(వార్త వేదిక సూర్య): తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ లోకసభ పక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ద్రోహాన్ని ప్రస్తావిస్తూ తాను చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతున్న మాటలపై కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. రాహుల్ గాంధీని, సోనియా గాంధీని అడ్డగోలుగా తిట్టిన రేవంత్ రెడ్డిని తీసుకువచ్చి ముఖ్యమంత్రిని చేసుకున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, నేతలు మరిచిపోయారని ఎద్దేవా చేశారు.

రాహుల్ గాంధీపై తాను చేసిన వ్యాఖ్యలు గతంలో రేవంత్ రెడ్డి అనేకసార్లు చేశారన్న విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. ఇదే రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డి "ముద్దపప్పు" అన్నాడని, అదే మాటను నేను రిపీట్ చేసినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి సోనియా గాంధీని "వెయ్యి మందిని బలి తీసుకున్న బలిదేవత? తెలంగాణ పిల్లల్ని చంపింది" అని అన్నాడని, అలాంటి వ్యక్తిని పక్కన పెట్టుకొని తాను చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నేతలు అభ్యంతరం చెప్పడంపై సానుభూతి వ్యక్తం చేశారు.

గాంధీ కుటుంబాన్ని, రాహుల్ గాంధీని, సోనియా గాంధీని అడ్డగోలుగా తిట్టిన రేవంత్ రెడ్డిని పక్కన పెట్టుకొని మాలాంటి ప్రతిపక్ష నేతలపై మాట్లాడడం ఏమిటని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు దమ్ముంటే రేవంత్ రెడ్డిపై ప్రతాపం చూపించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డిని తప్పుపట్టడం చేతగాని కాంగ్రెస్ నేతలు ఇప్పుడు మాట్లాడుతున్న తీరు పైన కేటీఆర్ ఎద్దేవా చేశారు. 6 గ్యారంటీల అమలుపై రేవంత్ రెడ్డిని, రాహుల్ గాంధీని తప్పకుండా ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ మరోసారి స్పష్టం చేశారు. అడ్డగోలు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డిని గట్టిగా అడిగితే "లాగులో తొండలు విడిచిపెడతా, పేగులు మెడలో వేసుకుంటా, గుడ్లు పీకి గోలీలు ఆడుతా"లాంటి బూతులు మాట్లాడుతున్నాడని కేటీఆర్ అన్నారు.

హైదరాబాద్‌లో ఉఊఓఅ ఎన్నికలను ప్రభుత్వం త్వరలో పెడుతుందన్న వార్తలు వస్తున్నాయని, ఈ ఎన్నికలను పార్టీ శ్రేణులంతా కలిసి సమిష్టిగా ఎదుర్కొని విజయం సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు 9700 కోట్ల రూపాయల అభివృద్ధి చేసిన విషయాన్ని ప్రజలకు ప్రస్తావించాలన్నారు. హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసిన తీరు ప్రతి డివిజన్లోని ఓటర్లకు ప్రజలకు ప్రచారం చేయాలని కోరారు.

శేర్లింగంపల్లి నియోజకవర్గంలో మన పార్టీ తరపున గెలిచి కేవలం భూములను కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి పక్షన చేరి ఎమ్మెల్యే గాంధీ డబ్బులకు అమ్ముడుపోయాడన్నారు. ఎమ్మెల్యే పార్టీని ద్రోహం చేసి వదిలిపోయిన శేర్లింగంపల్లిలో ఎక్కడ సమావేశం పెట్టినా భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు విజయవంతం చేస్తున్నారని అన్నారు. కేవలం పార్టీ మీద కేసీఆర్ మీద ఉన్న అభిమానంతోనే శేర్లింగంపల్లి లో జరుగుతున్న ప్రతి సమావేశం విజయవంతం అవుతుందని కేటీఆర్ తెలిపారు. "హైడ్రా" పేరుతో నియోజకవర్గంలో పేదల ఇళ్లు కూలగొడుతున్న తీరును ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గత రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌కు చేసిన ద్రోహాన్ని, రద్దు చేసిన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రజలకు వివరించాలన్నారు. ఈరోజు తెలంగాణ భవన్లో గొట్ట నరేందర్ యాదవ్ భారీ ఎత్తున తన అనుచరులు, కార్యకర్తలతో కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.

# రేవంత్ రెడ్డికి సిగ్గుండాలి

(మొదటి పేజీ తరువాయి)

బరిలోకి దిగి దారుణంగా ఓడిపోయింది. బిజెపిని బ్రిటీష్ జనతా పార్టీ అనడానికి రేవంత్ రెడ్డికి సిగ్గుండాలి. బిజెపి పేరులోనే భారతీయత ఉంది. INC- ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌ను స్థాపించింది. A.O.Hume - Allan Octavian Hume, a retired British civil servant, floated INC on 28 December, 1885. కాంగ్రెస్ అనే పదంలో భారతీయత లేదు. అది బ్రిటీషోళ్లు పెట్టిన పార్టీ.

INC – ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాస్తా ఇపుడు ఇస్లామిక్ నేషనల్ కాంగ్రెస్ అయింది. సీఎం రేవంత్ రెడ్డినే స్వయంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలోనే కాంగ్రెస్ అంటేనే ముస్లింలు ... ముస్లింలు అంటేనే కాంగ్రెస్ అంటూ మాట్లాడారు. అందుకే ×చీజ – ఇస్లామిక్ నేషనల్ కాంగ్రెస్ అని రేవంత్ రెడ్డినే కాంగ్రెస్ పేరు మార్చారు

భారత ఎన్నికల సంఘం (ఈసీ) ఓటర్ల జాబితాలో ప్రక్షళన చేపడుతూ ప్రత్యేక సమగ్ర సమీక్ష(SIR – Special Intensive Revision (SIR) కార్యక్రమాన్ని నిర్వహించడం దేశంలో నిత్యం జరిగే ప్రక్రియే. దేశంలో ఇప్పుడే మొదటిసారిగా SIR ప్రక్రియ చేపడుతున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదం. This is for only satisfying MIM Brother.

ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపిస్తూ ఓట్ చోర్ అనే నినాదంతో హడావుడి చేసిన రాహుల్ గాంధీకి బిహార్ రాష్ట్ర ప్రజలు చెంప చెళ్లుమనిపించే తీర్పు ఇచ్చారు. అయినా కాంగ్రెస్ నేతలకు బుద్ధి రాలేదు. ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించిన ఇదే రాహుల్ గాంధీ ... ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను ప్రక్షళన చేసేందుకు SIR ప్రక్రియను చేపడితే కూడా తప్పుపట్టారు. ఇది రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనం. SIR ప్రక్రియ అమలుకు ముందు జరిగిన లోకసభ ఎన్నికల్లో బీహారులో బిజెపికి వచ్చిన ఓట్ల కంటే SIR ప్రక్రియ అమలు తర్వాత వచ్చిన ఓట్లు స్వల్పంగా తగ్గాయి. అదే RJDకి స్వల్పంగా పెరిగాయి. ఎన్నికల ఫలితాల విశ్లేషణలు, ఓట్ షేర్ గణాంకాల లెక్కలన్నీ మీడియాలో వచ్చాయి. ఇన్ని రుజువులు ఉన్నా కాంగ్రెస్ నేతలు SIR ప్రక్రియపై అదే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. SIR ప్రక్రియలో మరణించినవారివి, శాశ్వతంగా వలస వెళ్లినవారివి, డూప్లికేట్ కేటగిరీ వంటి కారణాలతో ఓట్లు తొలగిస్తుంటే ప్రజలకు ఎలాంటి నష్టం కలుగుతోందో సీఎం రేవంత్ రెడ్డి వివరించాలి. SIR ప్రక్రియలో తొలగిస్తున్న ఓట్లు ఎవరివో సీఎం ప్రజలకు చెప్పాలి.

# ఉపాధి పథకం రద్దు.. దుర్మార్గ చర్య

(మొదటి పేజీ తరువాయి)



అప్పగించే ప్రయత్నం చేశారు. ప్రజలను కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో భాజపా 240 సీట్ల వద్ద ఆగిపోయింది. దీంతో రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడింది. ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధి హామీ పథకం వల్ల వెట్టిచాకిరి ఆగిపోయిందని, గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. అలాగే పనికితగ్గ వేతనం డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

దేశంలో 80 శాతం మంది ఈ ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. పథకం పేరు మార్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్ వెనుక పెద్ద కుట్ర ఉందని.. వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్) చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. ఉపాధి హామీని రద్దు చేస్తే మళ్లీ వలసలు ప్రారంభ మవుతాయని హెచ్చరించారు. కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకు, అదానీ-అంబానీలకు ప్రజలను కూలీలుగా మార్చేందుకు ఉపాధి హామీని రద్దు చేస్తున్నారని విమర్శించారు. వికసిత్ భారత్ కాదు.. సంక్షోభ భారత్‌ను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నల్ల చట్టాల విషయంలో క్షమాపణ చెప్పే వరకు వదల్లేదని.. ఇప్పుడు ఉపాధి హామీ విషయంలోనూ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు.

ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తల పాత్రను ముఖ్యమంత్రి రేవంత్ కొనియాడారు. కార్యకర్తల కష్టం, త్యాగాలతోనే అధికారంలో ఉన్నామని.. వచ్చిన పదవులన్నీ కార్యకర్తలు ఇచ్చినవేనని చెప్పారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో 66 శాతంపైగా కాంగ్రెస్ గెలిచిందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ గెలవాలని ధీమా వ్యక్తం చేశారు. కష్టపడినవాడు ఎప్పుడూ నష్టపోడని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులంతా కష్టపడి పైకొచ్చినవారేనని, పార్టీ అవకాశం ఇస్తే తనతోపాటు ఎవరికైనా గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఖరారు చేసింది. ఈ బహిరంగ సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించింది. కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మున్సిపల్ ఎన్నికలపైనా చర్చించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పరిధిలో గెలుపు బాధ్యతలు తీసుకునేలా దిశానిర్దేశం చేశారు. వీటిని పర్యవేక్షించే బాధ్యతను రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కట్టబెట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు వేదికగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. మండలాల్లో సైతం ఈ సభలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఒక మండలం బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి. అలాగే ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి ప్రాజెక్టులు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోందని.. ఈ వ్యవహారంలో రేవంత్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శలు తిప్పికొట్టేందుకు ఈ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అంతేకాకుండా ఈ సభల వేదిక మీద నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి తదితర పథకాలు అమలును వివరించడం ద్వారా ప్రతిపక్ష విమర్శలు తిప్పికొట్ట వచ్చనే లక్ష్యంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆ పార్టీ తీసుకుంది. అంతేకాకుండా.. ఆయా జిల్లాల్లోని స్థానిక సమస్యలతోపాటు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసే దిశగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందంటూ ఈ సందర్భంగా ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇంకోవైపు రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగడతామంటూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఇందుకోసం భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామంటూ ఆయన ఇప్పటికే మీడియా వేదికగా స్పష్టమైన ప్రకటన చేశారు. అలాంటి వేళ బీఆర్ఎస్ పార్టీ కంటే ముందే భారీ బహిరంగ సభలు నిర్వహించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఆ దిశగా ఆ పార్టీ అగ్రనాయకత్వం వడివడిగా అడుగులు వేస్తోంది.

# కృష్ణా జలాలపై పదేపదే రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

బండి సంజయ్ అన్నారు.ముఖ్యమంత్రి ఇరిగేషన్ విషయంలో అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్దాలు మాట్లాడారన్నారు. మేము నదీజలాలపై కొట్లాడినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఫీల్డ్ లో లేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అండగా ఉందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ తామే ప్రారంభించామని కాంగ్రెస్ అంటోంది.. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పాలమూరు రంగారెడ్డి పేరు ఎందుకు లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి ఇది మరణశాసనం. వాళ్లే జాతీయ హోదా ఇవ్వలేదు అని లొల్లి చేస్తున్నారన్నారు. రీ ఆర్గనైజ్ యాక్ట్ లో 6 ప్రాజెక్ట్ లు మాత్రమే ఉన్నాయి.. పునర్విభజన చట్టంలో లేని పాలమూరు ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఎలా ఇస్తారు..? అని నిలదీశారు. కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరిగిందన్నారు.. పోతిరెడ్డిపాడు విషయంలో ఆ రెండు పార్టీలు నోరు మెదపలేదు. కేసీఆర్ ప్రకటనలకు పరిమితం అయ్యారని బండి సంజయ్ అన్నారు.. కృష్ణా నది మీ జాగీరా? అణు బాంబు అయితా అన్నాడు కేసీఆర్.. అణుబాంబు కాదు తోక పటాక్ కూడా కాలేదు. ఉమాభారతి సమక్షంలో జరిగిన మీటింగ్ లో 299 టిఎంసిలు కృష్ణా నదిలో వాటా చాలు అన్నారు. దానికి కేసీఆర్ వద్ద సమాచారం లేదు. తెలంగాణకు కృష్ణా జలాల్లో అన్యాయం చేసింది కేసీఆర్? ఈ విషయాన్ని నేనే బయట పెట్టాను.. వెంటనే నేను అన్నది తప్పు అన్నారు కేసీఆర్. ఆంధ్ర వాళ్ళతో కమిట్ అయ్యి.. ఇక్కడ ఉల్టా డైలాగులు కొట్టారు. కాళేశ్వరం అని రూ. లక్ష కోట్లు మింగి కూలేశ్వరం కట్టారు. రెండవ దఫాలో కృష్ణా మీద కన్నేసి.. పాలమూరు రంగారెడ్డికి సిద్ధమయ్యారు. రూ. 80వేల కోట్ల అంచనాతో మొదలు పెట్టి రూ. 20 వేల కోట్లు ఖర్చు చేశారు.

ఇరవై ఏడువేల కోట్లు పెడితే చుక్క నీరు రాలేదు. లిఫ్టులు రిజర్వాయర్ల కోసం రూ. 80 వేల కోట్లు అని.. ఓ అంచనా లేకుండా రూ. లక్ష 50వేల కోట్లు ఖర్చు అయి ఉంటాయి అన్నారు. కృష్ణా జలాల విషయంలో 2016, 2020 లో రెండుసార్లు అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ జరిగింది. మొదటిసారి మిస్టేక్ అనుకుందాం? రెండోసారి మీటింగ్ 2020 లో జరిగింది?.అప్పుడైనా సరిదిద్దుకోవాలి కదా.. ఆ మీటింగ్ లో కూడా 299 టీఎంసీలకే ఒప్పుకున్నారు.. జగన్ ప్రగతి భవన్ కి వచ్చారు.. ఇద్దరూ కలిసిన విషయం ఫార్మాలిటీ అన్నారు.. ఆనాడు నేను ప్రశ్నిస్తే నన్ను విమర్శించారు. వెంటనే బేసిన్లు లేవు భేషజాలు లేవు అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల జరుగుతుంటే ఆపలేదు. రోజా ఇంటికి పోయి రొయ్యల కూర చేపల పులుసు తిని వచ్చారు. రాయలసీమను రత్నాల సీమ చేస్తా అని చెప్పి.. పెద్దన్న పాత్ర పోషిస్తా అన్నారు. కవిత కూడా ఆ రోజు పట్టుబట్టలు పెట్టారు. ఆరోజు జరిగిన సమావేశంలో ఏమి జరిగిందో కవిత బయటపెట్టాలని బండి డిమాండ్ చేశారు. బీజేపీ అండ ఉంది. కవిత దావత్ వద్దన్నదని నాకు సమాచారం ఉంది. ఇప్పుడు చెప్పాలి? రోజా ఇంట్లో నాన్ వెజ్ తిని తిరుమల యాత్ర రద్దు చేసుకున్నారు. రాయలసీమ ఎత్తిపోతల విషయంలో అన్యాయాన్ని నిరసిస్తూ మేము ఇళ్లపై నల్లజెండాలు ఎగరవేశాం.. అని సంజయ్ వెల్లడించారు.

# ఐడిటిఆర్ ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత టాక్సీలు, ఆటో రిక్షాలు, ఇతర కమర్షియల్ వాహనాలకు వర్తింపజేస్తాము. ఇప్పటికే హైదరాబాద్ నగరంలో భారీగా ఎలక్ట్రిక్ ,ఎల్పీజీ , సీఎన్జీ ఆటో లకు అనుమతి ఇవ్వడంతో పాటు డీజిల్ ఆటోల స్థానంలో రేటిరోఫిట్ కి అనుమతి ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో 16.11.2024 జీవో 41 ద్వారా ఈవి పాలసీ తీసుకొచ్చాం..

గతంలో 2020 లో రాష్ట్రంలో 4376 ఎలక్ట్రిక్ వాహనాలు (0.03%) ఉంటే ఈవి పాలసీ తీసుకొచ్చిన తర్వాత 2025 లో 2,58,325 (1.42%) ఎలక్ట్రిక్ వాహనాలకు పెరిగింది. ఓఆర్ఆర్ పరిధిలో ఈ సంఖ్యను 100 శాతం కి పెంచడం ఓ ఆర్ ఆర్ బయట 25 % లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది.

2024 లో తెలంగాణ రాష్ట్రంలో వెహికిల్ స్క్రాపింగ్ పాలసీ ప్రకటించడం జరిగింది. పాత వాహనాలు స్క్రాప్ చేయడానికి తన్ను మినహాయింపు , పెనాల్టీ రద్దు లాంటి ప్రోత్సాహకాలు ప్రకటించడం జరిగింది.15 సంవత్సరాలు దాటిన ప్రభుత్వ వాహనాలు కచ్చితంగా స్క్రాప్ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రైవేట్ వాహనాలను గ్రీన్ టాక్స్ విధించి అనుమతించడం జరుగుతుంది. వాహనాల ఫిట్నెస్ ప్రక్రియలో మానవ ప్రమేయాన్ని తగ్గించి టెస్టులను మరింత కఠిన తరం చేయడానికి అధునాతన సాంకేతిక టెక్నాలజీ ద్వారా రాష్ట్రంలో 37 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ యీ (ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్స్) ద్వారా ఫిట్నెస్ లేని వాహనాలను తొలగించి , ప్రమాదాలను తగ్గించవచ్చు, రోడ్ సేఫ్టీని పెంచవచ్చు, కాలుష్యాన్ని తగ్గించవచ్చు.. తెలంగాణలో డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే విధానం కూడా మరింత కఠిన తరం చేయడానికి టెస్టింగ్ ప్రక్రియలో మానవ ప్రమేయాన్ని తగ్గించి అధునాతన కెమెరాలు ,సెన్సార్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ లను ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ చేయడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి..

ప్రజా రవాణాలో మహిళలు మరియు పిల్లల భద్రతను పెంచడానికి టాక్సీలు బస్సుల వంటి ప్రజా రవాణా వాహనాల్లో ట్రాకింగ్ డివైసెస్‌ని పెట్టి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కి ద్వారా వాటిని మానిటరింగ్ చేయడం జరుగుతుంది. డ్రైవింగ్ లైసెన్సు కు సంబంధించిన సారథి ఇప్పటికే అమలు చేయడం జరుగుతుంది. వాహనాల రిజిస్ట్రేషన్ కి సంబంధించి వాహన్ (NIC) అప్లికేషన్ త్వరలోనే అందుబాటులోకి తేవడం జరుగుతుంది. ఈ సారథి & వాహన్ వల్ల దేశమంతా ఏకరీతి వ్యవస్థను ఏర్పాటు చేసి ఒక రాష్ట్రం నుండి ఇంకో రాష్ట్రం వెళ్ళినప్పుడు వారికి సులభతరంగా మైగ్రేట్ కావడానికి అవకాశం కలుగుతుంది. అదేవిధంగా రవాణా సేవలను వినియోగదారులు ఆర్టిఏ ఆఫీస్‌కి రాకుండా ఆన్లైన్ లోనే సేవలందించే విధంగా చేయవచ్చు.. నాణ్యతలేని రిఫ్లెక్టివ్ టేపులను నివారించి, నాణ్యత కలిగిన టేపులను మాత్రమే బిగించే విధంగా ఈ టేపుల బిగింపు ప్రక్రియలో QR mis వ్యవస్థను పరిచయం చేయడం జరుగుతుంది. డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి కార్డుల ప్రింటింగ్, రవాణా ప్రక్రియలు లోటు పాట్లను తొలగించడానికిసెంట్రలైజ్డ్ ప్రింటింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టడం జరుగుతుంది..

APNR ఆధారిత కెమెరాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి వాహన ఎన్ఫోర్స్మెంట్ ,చెకింగ్ ను సైంటిఫిక్ గా నిర్వర్తించడం ద్వారా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చేయడం జరుగుతుంది.. ఈ ప్రక్రియ ద్వారా వాహనాల అతివేగం, హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్ట్ ధరించకపోవడం, ట్రిపుల్ డ్రైవింగ్ , మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం వంటివి నివారించవచ్చు.. రవాణా శాఖ కార్యాలయంలో ఏఐ ఆధారిత కేంద్రాల ద్వారా ఏజెంట్లు బ్రోకర్లను గుర్తించి రవాణా శాఖ అందించే సేవలో వారి ప్రమేయం లేకుండా చేయడానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. రవాణా శాఖ ప్రక్షాళనలో భాగంగా ఇప్పటికే చెక్ పోస్టులను తొలగించి అంతర్రాష్ట్ర రవాణాలో అడ్డంకులు లేకుండా చేయడం జరిగింది... తెలంగాణలో రోడ్ సేఫ్టీపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ప్రతి స్కూల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. కాలేజీలలో రోడ్ సేఫ్టీ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ సేఫ్టీ పై రోడ్డు నిబంధనలపై పాంప్లెంట్లు పంచడం జరిగింది. తెలంగాణలో 2 డ్రైవింగ్ ట్రైనింగ్ శిక్షణ ఉ పరిశోధన కేంద్రం (ఐడిటిఆర్), డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి.

విజన్ 2047 లో భాగంగా రవాణా శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది ఆ సమయానికి ఐదు లక్షల మంది హెవీ వెహికల్ డ్రైవింగ్ స్కిల్స్ ఉన్న డ్రైవర్లను తయారు చేయడానికి ఈ ఐడిటిఆర్ ట్రైనింగ్ రీసెర్చ్ ఉపయోగపడాలి. భవిష్యత్తులో తెలంగాణలో ప్రపంచస్థాయి ట్రాన్స్పోర్ట్ అకాడమీ ఏర్పాటు చేయడంతో పాటు సెంటర్ ఫర్ ఎక్సెన్స్ డ్రైవింగ్ రోడ్ సేఫ్టీ ఉండేలా కార్యచరణ తీసుకోవడం జరిగింది.

హైదరాబాద్ చుట్టు ట్రక్ టెర్మినల్స్ పార్కింగ్ యార్డ్స్ అభివృద్ధి చేయడం జరుగుతుంది..పాస్ పోర్ట్ కార్యాలయాల మాదిరి ఆర్టీవో కార్యాలయాలు అధింతనంగా మార్చడం జరుగుతుంది.పెరుగుతున్న జనాభాకి అనుగుణంగా అదనపు బస్ టెర్మినల్‌లు నిర్మిస్తాం.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మొదటి విడతలో బాలికలకు ప్రాధాన్యం

- **రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం అందజేతపై కసరత్తు**
- **వచ్చే విద్యా సంవత్సరం ఆరంభానికి నగరంలో నూతన పాఠశాలలు**
- **ప్రస్తుత, భవిష్యత్ అవసరాలకు తగినట్లు సిలబస్**
- **విద్యా శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**



హైదరాబాద్,జనవరి8(వార్త వేదిక సూర్య): యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ (వైఐఐఆర్ ఎస్) మొదటి విడతలో పూర్తయ్యే వాటిలో బాలికలకు ఎక్కువ స్కూల్స్ కేటాయించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. రానున్న మూడేళ్లలో ప్రతి నియోజకవర్గంలోనూ బాలురు, బాలికలకు ఒకొక్కటి చొప్పున వైఐఐఆర్ ఎస్ ల నిర్మాణాలు పూర్తి చేయాల్సిందేనన్నారు. ప్రస్తుతం బాలికలకు స్కూల్స్ కేటాయించిన నియోజకవర్గంలో మరో విడతలో బాలురకు కేటాయించాలన్నారు.

విద్యా శాఖపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. వైఐఐఆర్‌సీలో సోలార్ కిచెన్ల నిర్మాణాన్ని పీఎం కుసుమ్‌లో చేపట్టే అవకాశాన్ని పరిశీలించాలని సీఎం అధికారులకు సూచించారు. వైఐఐఆర్ ఎస్ ల నిర్మాణాలకు సంబంధించి బిల్లులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు.ప్రస్తుతం కొడంగల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల్లలో స్వచ్ఛంద సంస్థల ద్వారా అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకాన్ని తెలంగాణవ్యాప్తంగా అమలు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు. తగినంత స్థలం, అవసరమైన మద్దతు అందజేస్తే పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయగలమని అక్షయపాత్ర ప్రతినిధులు సీఎంకు తెలియజేశారు. ప్రతి రెండు నియోజకవర్గాలకు ఒక సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేసి అందరికీ సకాలంలో భోజనం అందేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటుకు రెండు ఎకరాల స్థలం కేటాయింపు లేదా 99 సంవత్సరాలకు లీజు తీసుకునే అంశంపై జిల్లా కలెక్టర్లతో మాట్లాడి త్వరగా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు ముఖ్యమంత్రి సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 23 నూతన పాఠశాల భవనాలు నిర్మాణాలు వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

బాచుపల్లి పాఠశాల స్థలం కేవలం అర ఎకరం మాత్రమే ఉండడంపై సీఎం ఆరా తీశారు. ఎక్కడైనా పాఠశాలకు కనీసం ఎకరంన్నర స్థలం ఉండాలని, బాచుపల్లి ప్రస్తుతం ఉన్న స్థలం సమీపంలో ఎకరంన్నర ఆ పాఠశాల నిర్మాణానికి కేటాయించాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలకు తగినట్లు ఒకటి నుంచి పదో తరగతి వరకు సిలబస్ మార్పుపై కసరత్తును వెంటనే ప్రారంభించాలని సీఎం ఆదేశించారు.

వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం పనులు వేగవంతం చేయాలని సీఎం సూచించారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో నూతన కోర్సులు, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు టాటా టెక్నాలజీస్‌తో ఒప్పందం చేసుకున్నందున దానిని త్వరగా అమలయ్యేలా చూడాలని సీఎం ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలలు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నుంచి బయటకు వచ్చే ప్రతి విద్యార్థికి కచ్చితంగా ఉద్యోగం లభించేలా సిలబస్, బోధన ఉండాలని సీఎం అన్నారు.

సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, పి.సుదర్శన్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి, రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, ఉస్మానియా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మొలుగారం కుమార్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వి.ఎల్.వి.ఎస్.ఎస్.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**మోత్కూరు, జనవరి 08(వార్త వేదిక సూర్య):** ఉపాధ్యాయులు చెప్పిన విధంగానే విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీఓ పి.జనార్ధన్ రెడ్డి కోరారు. గురువారం నాడు మండలంలోని పొడిచేడు గ్రామంలో జిల్లా, పరిషత్ ,మండల ప్రాథమికోన్నత పాఠశాలలను స్థానిక సర్పంచ్ జిట్ట సైదులులతో కలిసి సందర్శించారు. పదవ తరగతి వెనుక బడిన విద్యార్థులను ప్రత్యేక దృష్టిసారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థుల, పేరెంట్స్ కమిటీ కి హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శానిటేషన్ నర్సరీ లను పరిశీలించారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి...

**మోత్కూరు, జనవరి 08(వార్త వేదిక సూర్య):** మండలంలోని అనాజీపురం గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఏ.డి.ఈ బి.భాయి ఏ.ఈ. ప్రభాకర్ రెడ్డి లు అన్నారు. గురువారం నాడు ఉన్నతాధికారుల







ఆదేశాల మేరకు భాగంగా గురువారం నాడు అనాజిపురం" ప్రజా బాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీసు వెంకటయ్య ,ఉప సర్పంచ్ గోరుపల్లి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులతో పాటు లైన్ మెన్లు కె విష్ణు, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు యాదాద్రి జట్టు ఎంపిక

**మోత్కూరు, జనవరి 08 (వార్త వేదిక సూర్య):** ఇటీవల వరంగల్ జిల్లాలోని సాయిపేట గ్రామంలో జరిగిన 44వ షూటింగ్ బాల్ రాష్ట్ర స్థాయి పురుషుల విభాగంలో యాదాద్రి భువనగిరి జట్టు ప్రథమ స్థానంలో నిలిచిందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోత్కూరు యాదయ్య గురువారం నాడు





విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జట్టులో సి.హెచ్. శ్రవణ్ కుమార్ కొరటికల్ (ఆత్మకూరు (ఎం) ఏ మనోజ్ ముత్తిరెడ్డిగూడెం (మోటకొండూరు ) చక్కటి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించే జాతీయ స్థాయికి ఎంపికయ్యారని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ మానస, ఉపాధ్యక్షులు బి మహేష్, కృష్ణ కుమార్ ,నళిని, పలువురు అభినందనలు తెలిపారు.

## నవజాత శిశువు మృతి

**భువనగిరి, జనవరి 08(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ భశ్వేశ్వర ఆలయం లో వదిలివేసిన శిశువును బుధవారం డాక్టర్ల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే. కానీ దురదృష్టవశాత్తు చికిత్స పొందుతూ ఆ శిశువు బుధవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి నర్సింహారావు గురువారం తెలిపారు. పాప హార్ట్ బీట్ తగ్గడం, చలిలో వదిలివేసిన కారణంగా శిశువు శరీరంలో ఉష్ణోగ్రతలు తగ్గడం వల్ల పాప మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పారని నర్సింహారావు తెలిపారు.




### పాపను వదిలివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ భశ్వేశ్వర ఆలయం లో బుధవారం తెల్లవారుజామున అప్పుడే పుట్టిన పాపను వదిలివేసిన వారిని పోలీసులు వెంటనే గుర్తించాలని, వారిపై కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్, మరియు అధికారులు చూడాలని ఆయన కోరారు.

# తన కుటుంబాన్ని విడదీయొద్దని.. తన భార్య ప్రెగ్నెన్సీని తొలగించొద్దని జిల్లా కలెక్టర్‌కు మొరపెట్టుకున్న యువకుడు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 08(వార్త వేదిక సూర్య):** తాను ప్రేమించి పెళ్లి చేసుకున్న తన భార్య దివ్య పూజను, తన నుండి విడదీయొద్దని, మా ప్రేమ వివాహం ఇష్టం లేని మా అత్త, ఆమె అక్కా చెల్లెళ్ళు తన భార్య ప్రెగ్నెన్సీని తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారని, దాన్ని ఆపివేసి, తన కాపురంను నిలబెట్టి న్యాయం చేయాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ,జిల్లా వైద్యాధికారి మనోహర్ , మరియు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి నర్సింహారావు లకు వేరువేరుగా యువకుడు వినతి పత్రాలు అందజేశారు. సందీప్ చెప్పిన వివరాల ప్రకారం జనగాం జిల్లా కొడకండ్ల మండలం రామారం గ్రామానికి చెందిన సందీప్ రెడ్డి ఏ సందీప్, యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన దివ్య పూజలు 2024 నుండి ప్రేమించుకుంటున్నారు.

వాళ్ళ ప్రేమను ఇరువర్గాల పెద్దలు అంగీకరించక పోవడంతో గత సంవత్సరం ఏప్రిల్ లో హైదరాబాద్ లోని "ఆర్య సమాజం" లో సందీప్, దివ్య పూజలు స్నేహితుల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. ఆతర్వాత మే లో సందీప్ పేరెంట్స్, వారి ప్రేమను అంగీకరించి రామారం గ్రామం లోని ఫంక్షన్ హాల్లో హిందూ సాంప్రదాయం ప్రకారం సందీప్ దివ్య పూజాల పెళ్లి చేయడం జరిగింది. పెళ్లి తర్వాత కొత్త జంట ఎనిమిది నెలలుగా హైదరాబాద్ లో కాపురం ఉంటున్నారు. సందీప్ ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ప్రస్తుతం దివ్య పూజా ఐదు నెలల గర్భవతి అని తెలిసింది. ఇటీవల క్రిస్మస్ పండుగ



కోసం తన భార్యను తన పెద్దమ్మ అయిన మేడి జయంతి ఇంటి వద్ద భువనగిరిలో దించి వెళ్ళానని సందీప్ చెబుతున్నాడు. మా ప్రేమ వివాహం మొదటి నుంచి ఇష్టం లేని మా భార్య తరపు బంధు వులు (మా భార్య వాళ్ళ అమ్మ, పెద్దమ్మ, మరియు చిన్నమ్మ,)లు మా భార్య యగు దివ్య పూజా మనస్సు మార్చివేసి, ప్రెగ్నెన్సీ తొలిగించే ప్రయత్నాలు చేస్తున్నారని, విడాకులు ఇవ్వాలని తనపై ఒత్తిడి తెస్తున్నారని సందీప్ ఆరోపించారు. జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు వెంటనే స్పందించి తన కాపురంను నిలబెట్టాలని, తన భార్య ప్రెగ్నెన్సీ తొలగించొద్దని, తన భార్యను తనతో కలిసి కాపురం చేసుకొనుటకు సహకరించాలని జిల్లా కలెక్టర్‌ను సందీప్ కోరు వినతి పత్రం అందజేశారు.

# అభ్యంతరాలను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలి

**- రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 08(వార్త వేదిక సూర్య):** మునిసిపల్ ఎన్నికల సందర్భంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరములు పరిశీలించి, త్వరతగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మరియు రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.

గురువారం భువనగిరి పురపాలక సంఘమును అదనపు కలెక్టర్ సందర్శించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ చేపట్టాలని తెలిపారు.ఫోటో ఓటరు జాబితా సవరణ,పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఓటరు జాబితాల ప్రకటనపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

అర్హత గల ప్రతి ఒక్కరూ జాబితాలో ఉండేలా పర్యవేక్షించాలని, ఒకే కుటుంబానికి చెందిన అర్హత గల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చూడాలని తెలిపారు.




ఓటర్ల జాబితా పై వచ్చిన అభ్యంతరములు పరిశీలించి, త్వరతగతిన విచారణ జరిపి వార్డు వారీగా తేది.

12.01.2026 రోజున తుది జాబితాను ప్రభుత్వ కార్యాలయములలో ప్రచురించ వలసిందిగా, అదేవిదముగా ఈ నెల 13.01.2026 రోజున పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రదర్శించి,



తేది.16.01.2026 రోజున పోలింగ్ కేంద్రముల వారీగా తుది ఓటర్ల జాబితాను ప్రచురించవలసినదిగా మునిసిపల్ కమిషనర్‌కి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ రామలింగం, మేనేజర్, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## రహదారి భద్రతపై యాదగిరిగుట్ట డిపోలో అవగాహన సదస్సు

**యాదాద్రి భువనగిరి, జనవరి 08(వార్త వేదిక సూర్య):** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు జిల్లా ట్రాన్స్పోర్ట్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట ఆర్.టి.సి. డిపోలోని బస్సు డ్రైవర్లు, ఇతరులకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమములో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రణీత్ రెడ్డి, న్యాయ సహాయ న్యాయవాదులు సాయి శ్రీనివాస్, నాగరాజులు, డిపో మేనేజర్ మురళీ కృష్ణలు డ్రైవర్లకు మోటార్ వెహికల్ చట్టాలు, నిబంధనలు, ప్రమాద భీమా నష్ట పరిహారం అంశాలపై అవగాహన పరచి రోడ్డు భద్రత నియమాలు తప్పని సరిగా పాటించాలని ప్రయాణికులను తమ గమ్యాలకు క్షేమంగా చేర్చే బాధ్యత తమపై ఉన్నదని తెలిపి, రహదారి భద్రత ప్రమాణాన్ని అందరితో చేయించారు ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పాత, కొత్త బస్టాండుల దగ్గర, కూడలిలో ద్విచక్ర




వాహనదారులకు అవగాహన పంప్లేట్లను అందించి, ప్లకార్డులు ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో పి. ఎల్. వి కె శ్రీశైలం, ట్రాఫిక్ కానిస్టేబుల్స్, వాహన చోదకులు పాల్గొన్నారు.



## వడ్డెబోయిన శ్రీనివాస్ పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ప్రభుత్వ విప్

**మోటకొండూరు/వార్త వేధిక సూర్య:** మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన వడ్డెబోయిన శ్రీనివాస్ ఇటీవలి మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

## ఘనంగా మేడే రాజీవ్ సాగర్ జన్మదినం

**మోత్కూరు, జనవరి 08(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మే డే రాజీవ్ సాగర్ జన్మదిన సందర్భంగా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సాయిబాబా ఆలయం వద్ద వికలాంగుల హక్కుల వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ



సందర్భంగా వికలాంగుల హక్కుల వేదిక భువనగిరి డివిజన్ అధ్యక్షులు గడ్డం యాదగిరి మాట్లాడుతూ మే డే రాజీవ్ సాగర్ రాష్ట్రంలో ప్రతినిత్యం పేద ప్రజల మధ్యలో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం మరి తపించిన రాజీవ్ సాగర్ స్ఫూర్తితోనే గురువారం నాడు ఆయన జన్మదిన సందర్భంగా తమ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అన్ని దానాలో కంటే అన్నదానం గొప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల వేదిక మండల అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగేశ్వర్ వివిధ సంఘాల నాయకులు జిట్టా మహావీర్, మొగుళ్ళపల్లి సోమయ్య, రామకృష్ణ ఆలయ కమిటీ నిర్వాహకులు కాంబోజు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి ఆర్థిక సహకారంతో**

**మోటకొండూరు, జనవరి 08(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన బొడిగె యాదగిరి కుటుంబానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి రెడ్డి సహకారంతో 50 కేజీ ల బియ్యాన్ని,మృతుని కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు..ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బుడిగే బాల రాజు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నూనెముంతల సంతోష్, సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి, ఉప సర్పంచ్ మంచాల వెంకన్న , బొడిగె బిక్షపతి, ఓర్సు యాదగిరి,పంతుల రవీందర్, గుర్రాల రామకృష్ణ, పంతుల భూపాల్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రాజబోయిన రంజిత్, ప్రధాన కార్యదర్శి దేవరాజు సిద్ధిరాములు, కంచర్ల మధు,



బొడిగె బిక్షపతి, కాటిక స్వామి, మంచాల బాబు, శనిగరం రఘుపతి, పైళ్ళ నర్సింహ్మా రెడ్డి కుంటుబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా నుండే భాజపా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి

**- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు**

**మోత్కూరు, జనవరి 08(వార్త వేదిక సూర్య):** భాజపా నిర్వహించే ఏ కార్యక్రమాలైనా మోత్కూరు, అడ్డగూడూరు , మండలాల భాజపా కార్యక్రమాలు సూర్యాపేట జిల్లా నుండి కాకుండా యాదాద్రి భువనగిరి జిల్లా నుండి నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కు కోరారు. గురువారం నాడు ఈ మేరకు భువనగిరిలోని వివేరా హోటల్ కు వచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును మోత్కూరు, అడ్డగూడూరు భాజపా నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మోత్కూరు అడ్డగూడూరు మండలాలకు పార్టీ కార్యక్రమాలు సూర్యాపేట నుండి నిర్వహించడం వల్ల పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. తాము యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్నామని, నియోజకవర్గం సూర్యాపేట జిల్లాలో ఎక్కువ భాగం ఉన్నందున తమను కూడా అందులో కలిపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ కార్యక్రమాలు నిర్వహిస్తే ఈ



ప్రాంతాల్లో పార్టీ బలోపేతం కావడానికి అవకాశం ఉందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఈ ప్రాంత నాయకులకు ప్రజలకు దగ్గరగా ఉండటం వల్ల రెవెన్యూ పోలీస్ ఇతర విభాగాల పనులు ఈ జిల్లా పరిధిలో ఉండటం ప్రతినిత్యం ఈ జిల్లాతో ప్రజలకు సంబంధాలు బాగా ఉన్నాయని తెలియజేయగా అందుకు ఆయన స్పందించి రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో ఈ సమస్య ఉందని అసెంబ్లీ పరిధి కాకుండా జిల్లాల పరిధిగా పరిగణించి త్వరలో రాష్ట్ర కమిటీలో చర్చించి ఈ సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య యాదాద్రి భువనగిరి పార్లమెంట్ నాయకులు తుమ్మల మురలీధర్ రెడ్డి జిల్లా నాయకులు పోచం సోమయ్య, ఏనుగు జితేందర్ రెడ్డి మోత్కూరు మండల అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్ ,అడ్డగూడూరు మండల అధ్యక్షులు ననుబోతు సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



**ఆత్మకూరు (ఎం), జనవరి 08 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సంవత్సరం క్రీడోత్సవాలను కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సౌజన్యంతో నిర్వహించడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ముగ్గుల పోటీలు,క్యారమ్ బోర్డు డబుల్స్,క్యారమ్ సింగిల్స్,చెస్,రసాకాసి,కుర్చీల ఆటలు తదితర వినోదాత్మక కార్యక్రమాలు పోటీల కలవు ఇట్టి కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్, సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ జడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య, సీపీఐ కార్యదర్శి మజ్జిగ నర్సయ్య అఖిలపక్ష నాయకులు యాస ఇంద్రారెడ్డి, రచ్చ గోవర్ధన్, కోరే బిక్షపతి, బొబ్బలి ఇంద్రారెడ్డి, సోలిపురం అరుణ,రంగ శ్రీను, ఉప్పల ముత్యాలు,వంగ శ్రీనివాస్, నాతి రాజు, మజ్జిగ రాంబాబు,పరకాల రాంబాబు వార్డు సభ్యులు కొంగరి పుష్పలత పరుషరాములు,తవిటి శైలజ రాజు, నోముల రజిత యాదగిరి, గడ్డం సతీష్, గట్టు విశాల్, కూరెళ్ళ అనిల్ యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, ఎండీ అజీమ్, మురారిశెట్టి వెంకన్న, కోరే అయ్యాలం,సూరారం రాము, లోడి రవి, పాశం శేఖర్, యాస శ్రీకాంత్, లోడి ప్రదీప్,కోరే గణేష్, కదిరే శివ, నాతి సాయి ప్రసాద్, కోరే ప్రశాంత్, బుషిగంపల లోకేష్, బబ్బూరి లింగం, బీసు శ్రీహరి,ఎలిమినేటి ఎలేందర్, ఎలిమినేటి నరసింహ,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు రెవెన్యూ కంచ భూమిని అజీజ్ నగర్‌లో కలుపవద్దు

## చిలుకూరు గ్రామస్తుల ఆవేదన

## మున్సిపల్ కమిషనర్ చిలుకూరుపై కక్షసాధింపులు



**మొయినాబాద్ మున్సిపాలిటీ, జనవరి 08(వార్త వేదిక సూర్య):** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు సర్వే నెంబర్ 1 మృగవాని కంచెను అజీజ్ నగర్ రెవెన్యూలో కలవడం ఎంతవరకు సమంజసం అని అదే విధంగా జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో 23వ వార్డును పూర్తిగా మొయినాబాద్లో కలవడం సరైంది కాదని చిలుకూరు గ్రామస్తులు మాజీ సర్పంచ్ సంగరి మల్లేష్, బీజేపీ నాయకులు గున్నాల గోపాల్రెడ్డి, ఆంద్రూ, గరుగు రాజులు పేర్కొన్నారు. గురువారం అజీజ్నగర్లో గల మున్సిపల్ కార్యాలయంలో సర్వే నెంబర్ 1 మృగవాని కంచెను అజీజ్నగర్లో కలవవద్దు అని యథావిధిగా చిలుకూరులో ఉండే విధంగా చూడాలని వినతిపత్రం అందజేశారు. అదే విధంగా మొయినాబాద్ మున్సిపల్లో 32 వేల ఓట్లు ఉన్నప్పటికి ఒక్క వార్డుకు 1250 ఓటర్లు ఏర్పాటు చేసినప్పుడు చిలుకూరు, అప్పోజిగూడ కలిపితే ఆరు వార్డులు ఏర్పడతాయని పేర్కొన్నారు. అదే విధంగా చిలుకూరు లో 23వ వార్డును మొయినాబాద్లో కలవడం సరైంది కాదన్నారు. చిలుకూరు గ్రామంపై మున్సిపల్ అధికారులు కక్షపూరితంగా ఈ విధంగా చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎలక్షన్ నోటిఫికేషన్ రాకముందే సరి చేయాలని చిలుకూరును యథావిధిగా ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగేరి మల్లేష్, గోపాల్ రెడ్డి, ఆంద్రూ, జేవంతు, మంచిరేవుల శ్రీరాములు ముదిరాజ్ మల్లారెడ్డి, దరనరేందర్, గరుగు రాజు, అప్పోజిగూడ రాజు తదితరులున్నారు.

# చేనేత రుణమాఫీ చేసేంతవరకు ఉద్యమించాలి

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు





**భూదాన్ పోచంపల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):** చేనేత రుణమాఫీ చేసేంతవరకు రాజకీయాలకతీతంగా కార్మికులం దరూ సంఘటితంగా ఉద్యమించాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లిలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బిజెపి చేనేత సెల్ ఆధ్వర్యంలో చేనేత రుణమాఫీ చేనేత సమస్యలపై కార్మికులు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు.

ఈ దీక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తులను మోసగిస్తుందని , వృత్తుల పరిరక్షణ కోసం అన్ని గ్రామాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత రుణమాఫీ ప్రకటించి 17 నెలలు గడుస్తున్నా నేటికీ రుణమాఫీ చేయకపోవడం విచారకరమని అన్నారు. ఇంటిల్లిపాది పనిచేస్తేనే చేనేత వస్త్రాలు తయారవుతాయని , బ్యాంకుల అప్పులతో వడ్డీలు కట్టలేక అప్పుల భారంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . రుణమాఫీ ప్రకటించి కాలయాపనే తప్ప నేటికీ అమలు నోచుకోలేదని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కర్నాటి ధనంజయ, దాసరి మల్లేశం, ఏలే చంద్రశేఖర్ ,జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్ , బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు నరోత్తం రెడ్డి , చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బసవలింగం, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, రాష్ట్ర చేనేత జన సమాఖ్య అధ్యక్షుడు చింతకింది రమేష్, ఏలే బిక్షపతి , బీజేపీ పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాహేష్, మాజీ సర్పంచ్ నోముల గణేష్, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, నాయకులు మంగళపల్లి శ్రీహరి, ఏలే శ్రీనివాస్, రచ్చ సత్యనారాయణ , వర్కాల వెంకటేశ్వర్లు, తుమ్మ లక్ష్మీనారాయణ, భోడ దయానంద్, బడుగు శ్రీకాంత్, చేనేత కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరులో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టకు సన్నాహక సమావేశం

**మోత్కూరు, జనవరి 08(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు గురువారం నాడు స్థానిక శాఖా గ్రంథాలయంలో సన్నహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య స్థాపన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అభిప్రాయపడ్డారు. పట్టణంలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం వల్ల యువతలో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ఫిబ్రవరి 19 ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి నాటికి విగ్రహాన్ని అత్యంత వైభవంగా ప్రతిష్టించాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించారు.. ఈ విగ్రహ ప్రతిష్టకు పట్టణంలోని ప్రముఖులు, దాతలు, మేధావులు ఆర్థికంగా, సామాజికంగా సహకరించాలని కోరారు. అందరి భాగస్వామ్యంతో త్వరలో ఒక కమిటీని ఏర్పాటు చేసి ముందుకు సాగనున్నట్లు నిర్వహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శివాజీ ప్రతిష్ట నిర్వాహకులు, విద్యార్థి యువజన, ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు..



# గురువారం కురుమ యువ చైతన్య సమితి ఎల్బీనగర్ నియోజకవర్గం నూతన కమిటీ

## ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కాల్నే మల్లేశం కురుమ.



**ఎల్బి నగర్, జనవరి 08(వార్త వేదిక సూర్య):** ఎల్బీనగర్ నియోజకవర్గంలో కురుమలు అత్యధికంగా ఉన్నారు. కురుమలు వ్యాపారంగా వివిధ రంగాల లో అభివృద్ధి కొనసాగుతూ కురుమలకు వ్యాపారంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అమరత్వం ఎల్బీనగర్ చౌరస్తాలో దొడ్డి కొమురయ్య విగ్ర ఆవిష్కరణ కొరకు పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ, కోశాధికారి రావుల ఐలయ్య కురుమ,ప్రచార కార్యదర్శి మందుల సైదులు కురుమ, రాష్ట్ర కార్యదర్శి దెండే భిక్షం కురుమ, యాదాద్రి జిల్లా ఇన్చార్జి కేమిడి ఉపేందర్ కురుమ, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు నర్రి వెంకన్న కురుమ సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎల్బీనగర్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ :బాలం శ్రీను కురుమ, ప్రధాన కార్యదర్శి :మందుల విద్యాసాగర్ కురుమ, కోశాధికారి:అన్నం మహేష్ కురుమ, ఉపాధ్యక్షులు:కడగంచి మల్లేష్ కురుమ, ఎమ్మె నరేష్ కురుమ, బండారి శ్రీశైలం కురుమ,కుండే మహేష్ కురుమ, కార్యదర్శులు: నర్రి మహేందర్ కురుమ గొరిగ రవితేజ కురుమ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.






# ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## టి యు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి

**వలిగొండ, జనవరి 08(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ టి యు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి అన్నారు. గురువారం వలిగొండ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 10న సూర్యాపేటలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఉద్యమకారులకు పిలుపునిచ్చారు. బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్, రాష్ట్ర నాయకులు మోహన్ బైరాగి చార్వాక, బాకారం లావణ్య ,పబ్బు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరిరక్షణపై అవగాహన

**భూదాన్ పోచంపల్లి, జనవరి 8(వార్త వేదిక సూర్య):** మున్సిపల్ పరిధిలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన స్కూల్ సాయి హెల్త్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని ఏ. శైలజ మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల తోనే భూసారం పెరుగుతుందని అన్నారు. భూసార పరీక్షల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రిజిస్ట్రేషన్



చేయడం శాంపిల్స్ ని ప్రయోగాలు విశ్లేషణ చేసి సాయిల్ హెల్త్ కార్డును జనరేట్ చేయడం అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ,ప్రియాంక , శ్వేత, స్కూల్ ప్రిన్సిపల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

## ప్రభుత్వ సూచిక బోర్డ్ ఏర్పాటు : తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్

**మొయినాబాద్ మున్సిపాలిటీ, జనవరి 08(వార్త వేదిక సూర్య):** సురంగల్ గ్రామ రెవెన్యూ పరిదిలోని ప్రభుత్వ భూమి సర్వే నేనీ. 135లో ఉన్న ప్రభుత్వ భూమిని పక్కన భూమి వున్న వ్యక్తి కబ్జా చేసి చుట్టు ప్రీ క్యాస్ట్ వాల్స్ వేయడం జరిగిందన్న




సమాచారం తెలుసుకుని రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్ సిబ్బందితో కలిసి కబ్జా జరుగుతున్న స్థలాన్ని పరిశీలించి పనులను నిలిపివేయించారు. విచారణ అనంతరం అట్టి ప్రభుత్వ భూమిలో వేసిన గోడలను జేసీబీతో తొలగించడం జరిగింది. తదానంతరం ప్రభుత్వ సూచిక బోర్డ్ ఏర్పాటు చేయడం జరిగినది. ప్రభుత్వ భూములను ఎవ్వరూ కబ్జా చేసిన కఠిన చర్యలు తప్పవని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్ తో పాటు సర్వేయర్ జలజ, జీపీఓ జానకి రామ్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


# జెడ్పీ హైస్కూల్ హెచ్.ఎంకు సన్మానం

**మోత్కూరు, జనవరి 08(వార్త వేదిక సూర్య):** ఇటీవల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన దేవినేని అరవిందరాయుడుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,



శాఖా గ్రంథాలయం మాజీ వైస్ చైర్మన్ పోలినేని స్వామి రాయుడు గురువారంనాడు శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు.




# శభాష్ పోలీస్ అన్న..!

### రోడ్డుపై పడిన కంకర తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేసిన ట్రాఫిక్ హోంగార్డులు

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):** అప్ప జంక్షన్ పరిధిలో గురువారం తెల్లవారుజామున ఓ టిప్పర్ నుంచి భారీగా కంకర రోడ్డుపై పడిపోవడంతో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు నిలిచిపోవ దంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదు ర్కొన్నారు. ఈ పరిస్థితిని అక్కడ డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ హోంగార్డులు భాస్కర్, శ్రీనివాస్ గమనించి వెంటనే రాజేంద్రనగర్ సర్కిల్ మున్సిపల్ అధికారులకు సమాచారం అందించారు. అయితే ఎంతసేపటికీ మున్సి పల్ సిబ్బంది అక్కడికి చేరుకోకపోవడంతో ట్రాఫిక్ మరింత స్థంభించింది. ఇక ఆలస్యం చేయకుండా పరిస్థితిని అదుపులోకి తీసుకు



రావాలని భావించిన హోంగార్డులు భాస్కర్, శ్రీనివాస్ స్వయంగా రోడ్డుపై పడిపోయిన కంకరను తొలగించారు. వారి చొరవతో ట్రాఫిక్ సజావుగా కొనసాగి వాహనాలు క్లియర్ అయ్యాయి. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయు తంగా వ్యవహరించిన ట్రాఫిక్ హోంగార్డులు భాస్కర్, శ్రీనివాస్‌లను నార్సింగి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు అభినందించారు

## ఆదర్శ కాలనీలో నాలాల సమస్యపై అధికారుల స్పందన

### శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక కోరిన మహేష్ గౌడ్

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ఆదర్శ కాలనీలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా గురువారం కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ రాజేంద్రనగర్ నాయకుడు మహేష్ గౌడ్ వినతిమేరకు సంబంధిత అధికారులు కాలనీలో పర్యటించారు.

కాలనీలో పొంగుతున్న నాలాల సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించిన మేనేజర్ రేణుక, వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్ స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. సమస్యపై వెంటనే





స్పందించిన వారు డ్రైనేజి మరమ్మతులు చేపట్టి, ప్రధాన రహదారిపై పేరుకుపోయిన పొంటి చెత్త, చెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ, తరచుగా ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులను కోరారు. ప్రజారోగ్యం, పరిశుభ్రతకు ఇది అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ, తరచుగా ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులను కోరారు. ప్రజారోగ్యం, పరిశుభ్రతకు ఇది అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పున్న మహేష్, ఒగ్గు జనార్దన్, కుర్వ అశోక్, రాజు, జయచంద్రతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## జలమండలి అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, జనవరి 08(వార్త వేదిక సూర్య):** మేడిబావి పాత సెట్విన్ దగ్గర డ్రైనేజీ ఓవర్ ఫ్లో ఎక్కువగా అవుతుందని కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల దృష్టికి తీసుకురాగా అధికారులతో కలిసి పర్యటించారు డ్రైనేజీ లైన్ చిన్నగా ఉండటం ద్వారా ఈ సమస్య తలెత్తున్నట్లు అధికారులు అంచనా వేశారు నూతన డ్రైనేజీ లైన్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు అనంతరం స్థానికులతో మాట్లా డుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ కుషాల్ తదితరులు పాల్గొన్నారు



## బీమ్ సింగ్‌ను గాంధీ ఆసుపత్రిలో అడ్మిట్ చేయించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, జనవరి 08(వార్త వేదిక సూర్య):** నిన్న మేడిబావి పర్యటనలో బీమ్ సింగ్ కుటుంబాన్ని కార్పొరేటర్ హేమ సామల పరమర్శించగా ఆయనకు గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నట్లు తెలుసుకున్నారు పేద కుటుంబానికి చెందిన భీమ్ సింగ్ కు ఒక్క కూతురు మాత్రమే ఆయన బాగోగులు చూసుకుంటుంది ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందే స్తోమత లేక కార్పొరేటర్ ఆశ్రయించగా అన్ని తానై గాంధీ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అడ్మిట్ చేయించి వైద్యం చేయిస్తున్నారు ఈ సందర్భంగా ఆసుపత్రిలో అడ్మిట్ అయిన భీమ్ సింగ్ ను పరామర్శించి ఆయన కూతురుకు బరోసా ఇచ్చారు ఈ సందర్భంగా కోరిన వెంటనే స్పందించిన గాంధీ ఆసుపత్రి సూపరిండెంట్ వాణి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



# ప్రజల విద్యుత్ సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ ప్రత్యేక చొరవ

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్‌లో ఉన్న కార్యాలయంలో, రాజేంద్ర నగర్ సర్కిల్‌కు సంబంధించిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ (టీ జీ ఎస్ పీ డి సి ఎల్) అధికారులు నియోజకవర్గ ఇన్‌చార్జ్, డివిజన్ కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం విద్యుత్ అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, బస్తీ పర్యటనలలో భాగంగా నేరుగా ప్రజలతో మమేకమై, వారు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పలు కీలక సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ మార్పిడి కేంద్రాలు (ట్రాన్స్‌ఫార్మర్లు) మార్పిడి చేయడం, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల మరమ్మతులు, సింగిల్ ఫేజ్ విద్యుత్ కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర సమస్యలను కార్పొరేటర్



అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి, వీలైనంత త్వరగా అన్ని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు. దీనికి స్పందించిన అధికారులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



రాజేంద్ర నగర్ సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్ శ్రీరాం మోహన్, విభాగ ఇంజినీర్లు రత్నాకర్, చంద్రశేఖర్, భాస్కర్, సహాయక విభాగ ఇంజినీర్ ఈశ్వర్ ప్రసాద్, సహాయక ఇంజినీర్లు సతీష్, సాయి కుమార్, నరసింహ, అరిఫ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## బాబుల్ రెడ్డి నగర్-బృందావన్ కాలనీ రహదారి సమస్యలపై

# కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి క్షేత్రస్థాయి పరిశీలన

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):** రాజేంద్ర నగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లో బాబుల్ రెడ్డి నగర్ నుంచి బృందావన్ కాలనీకి వెళ్లే రహదారి పరిసర బస్తీల్లో, స్థానికుల విజ్ఞప్తి మేరకు రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) మరియు హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎమ్ డబ్ల్యూఎస్ఎస్‌బీ) అధికారులతో కలిసి కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని, పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే, జలమండలి అధికారులకు సమస్య పెద్దదయ్యేలోపే డ్రైనేజీ వ్యవస్థను సరిచేయాలని సూచించారు. త్రాగునీటిలో మురుగునీరు కలుషితం అవుతున్న విషయాన్ని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలన చేపట్టారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను



ఆదేశించారు. అదేవిధంగా, పనులను వేగంగా ప్రారంభించి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఎక్కడా లోపాలు లేకుండా త్వరిత గతిన పూర్తి చేసి, డివిజన్ ప్రజలకు ఉపయోగపడేలా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంతు గౌడ్, రమేష్ రెడ్డి, రావుల భాస్కర్, గోపాల్ నాయక్,



మధుసూదన్ రెడ్డి, కుర్మయ్య, చెన్నమ్మ, సీహెచ్ రమేష్, లింగప్ప, శ్రీశైలం సమేతంగా జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ఎస్‌బీ సూపర్‌వైజర్ లోక్‌నాథ్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.







# విలీనంతో రాజేంద్రనగర్ అస్తిత్వం కోల్పోతుంది..

### రాష్ట్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ హెచ్చరిక

### విలీన ప్రతిపాదన విరమించుకోకపోతే ఉద్యమాన్ని తీవ్ర స్థాయికి తీసుకెళ్తాం

**మైలర్ దేవ్ పల్లి జనవరి 08 ( వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని హైదరాబాద్ నగర పరిధిలో విలీనం చేయొద్దని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేతలు, కార్యకర్తలు గురువారం ఆరందర్ చౌరస్తా వద్ద భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేయొద్దని, రాజేంద్రనగర్ సర్కిల్‌ను హైదరాబాద్ జోన్‌లో కాకుండా సైబరాబాద్ జోన్‌లోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి హాజరై ప్రభుత్వ నిర్ణయంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పక్కనపెట్టి తీసుకుంటున్న నిర్ణయాలు రాజేంద్రనగర్ భవిష్యత్తుకు ప్రమాదకరమని ఆయన అన్నారు. రాజేంద్రనగర్, మైలర్ దేవ్ పల్లి, అత్తాపూర్ ప్రాంతాలను హైదరాబాద్‌లో కలపడం వల్ల ఈ ప్రాంతాల ప్రత్యేక అస్తిత్వం కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు..నియోజకవర్గాన్ని విభజించడం ద్వారా పరిపాలనా గందరగోళం పెరిగే ప్రమాదం ఉందని, ఇప్పటికే డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు వంటి మౌలిక వసతుల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు మరిన్ని కష్టాలు తప్పవని నేతలు హెచ్చరించారు. సైబరాబాద్ జోన్ పరిధిలో కొనసాగితే పోలీస్, మున్సిపల్ సేవలు సమర్థవంతంగా అందుతాయని వారు పేర్కొన్నారు.

నిరసన సందర్భంగా బీఆర్ఎస్ నేతలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ "రాజేంద్రనగర్ అస్తిత్వాన్ని కాపాడాలి", "జోన్ మార్పు వద్దు", "ప్రజల అభిప్రాయం పరిగణనలోకి తీసుకోండి" అంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే పునర్విచారించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి, వెంకటేష్, జహీరుద్దీన్, ముక్రం ఖాన్, వనం శ్రీరామ్ రెడ్డి, రావుల జంగయ్య, కోలన్ సుభాష్ రెడ్డి, సదాల వెంకటేష్, నాగని సురేష్, బద్దం శ్రీకాంత్ రెడ్డి, రాము యాదవ్, చిరంజీవి, మైసిరెడ్డి, జీవన్ దాస్, లక్ష్మి రాజ్, సరిత, రాజేష్ యాదవ్, దుర్గేష్, సూర్యం, డివిజన్ యువజన అధ్యక్షులు అకేం రాఘవేందర్ యాదవ్, శ్రీ వర్ధన్ రెడ్డి, కొంపల్లి జగదీష్, పుప్పాల లక్ష్మణ్, చిత్తారి, ఆహమ్మద్ పటేల్, మధు, నరేష్ యాదవ్, శశికల, మహేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకై కలిసి ఉద్యమిద్దాం...

### కె జి కె స్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సభలో గౌడ, కల్లు గీత సంఘాల నాయకుల పిలుపు

**బాగ్ లింగంపల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని వాటి అమలుకు ఐక్యంగా ఉద్యమిద్దామని వివిధ గౌడ, కల్లుగీత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

ఈరోజు కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై అవిష్కరించారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ 2 సంవత్సరాల కాలంలో ఎన్నోసార్లు మంత్రులను, అధికారులను కలిసి వినతి పత్రాలు ఇచ్చామని, సూర్యాపేటలో వేలాది మందితో గీతన్నల రణభేరి నిర్వహించామని అన్నారు.ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియా రెండు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదని మేనిఫెస్టోలో మాత్రం నెల రోజుల లోపు ఇస్తామని చెప్పారన్నారు.

వీరికి ఇవ్వాల్సిన 14 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లిక్కర్ షాపుల్లో 25 శాతం రిజర్వేషన్స్, బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందని అన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరణ చేసిన కాటమయ్య రక్షణ కవచం 20 వేలు మాత్రమే పంపిణీ చేశారని మిగతా వృత్తి చేసే వారందరికీ ఇవ్వాలన్నారు. నెక్లెస్ రోడ్డులోని నీరా కేఫ్ మూత పడిందని, నందనములోని ప్రాజెక్టు పడావు పడిందని వీటిని వెంటనే ప్రారంభించాలని అన్నారు. ×గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్ మాట్లాడుతూ


ప్రమాదానికి గురయ్యే వారికి టాడి కార్పొరేషన్ నుంచి ఇచ్చే ఆర్థిక సహాయం నిలుపుదల చేశారని వీటిని వెంటనే కొనసాగించాలన్నారు, ఏజెన్సీ ఏరియాలోని సొసైటీలను పునరుద్ధరించాలని అన్నారు.

గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ మాట్లాడుతూ ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం పెడతామని, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని, వృత్తి పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్ష లకు పెంచుతామని ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోకాపేటలోని గౌడ భవనం పూసే లేదని అన్నారు.

గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ

కల్లు షాపులపై ఎక్సైజ్ దాడులు మానుకోవాలని,ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో భవిష్యత్ లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు,

ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జి నాగరాజు, యాదగిరి చారి, బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర నాయకులు దుర్గయ్య,గౌడ్, బైరు శేఖర్ మరియు సంఘాల నాయకులు కొన్నింటి ప్రభులింగం గౌడ్ , మీనయ్య గౌడ్, వంగ సదానందం గౌడ్, కె జి కె స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉషాగొని వెంకట నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి సిరిపురం రమేష్ గౌడ్, వర్కాల బాలరాజ్ గౌడ్, అంబాల శ్రీనివాస్,సట్ల ప్రభాకర్,కప్పల లింగం గౌడ్, రొడ్డ లలిత,జె.రాజు, నడిమింటి ఆశన్న గౌడ్ ,జంగా గౌడ్, శుభమస్తు మ్యారేజ్ బ్యూరో చైర్మన్ రాములు గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన నూతన ప్రజా ప్రతినిధులు

### - రాందాస్ తండా సర్పంచ్ మెగావత్ చిట్టి శీనువాస్ నాయక్

**నాంపల్లి జనవరి 08(వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపు మేరకు గురువారం హైదరాబాద్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచి, వార్డు సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే వారిని ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు ఈ విజయోత్సవ కార్యక్రమంలో నూతన సర్పంచి మెగావత్ చిట్టి శ్రీనివాస్ నాయక్, వార్డు మెంబర్లు వడ్త్యా స్వప్న శ్రీను, మెగావత్ అశోక్, మెగావత్ లలిత శీను నాయక్ ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు ప్రజా సేవలో నిరంతరం ముందుంటూ, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సభావత్ తౌరియా నాయక్ తో పాటు ముఖ్య నాయకులు లాలూ నాయక్, మెగావత్ కృష్ణ నాయక్, మెగావత్ జాను నాయక్, వడ్త్యా రమేష్ నాయక్, మెగావత్ శంకర్, సభావత్ జైపాల్, కొర్ర భాస్కర్, మెగావత్ లచ్చిరాం, మెగావత్ గోపి, మెగావత్ టీక్య, వడ్త్యా నాగ, వడ్త్యా వినోద్, మెగావత్ సందీప్, గ్రామ పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్నా కైలాస్ నేత

**నల్లగొండ , జనవరి 8 (వార్తా వేదిక సూర్య):**



నల్గొండ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్నా కైలాస్ నేత మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల గురించి మంత్రి తో చర్చించారు. ఈనెల 20 నుండి 30 వరకు జరగనున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై బిజెపి చేస్తున్న కుట్రలపై వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలపై చర్చించారు. నల్గొండ జిల్లాలో అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి గతంలో ఉన్న ఎం ఎన్ ఆర్ ఈ జి ఎ పథకాన్ని పునరుద్ధరించాలని తీర్మానం చేసిన కాపీలను అందజేయాలని సూచించారు.

## రెండు రోజుల ఇంటర్నేషనల్ సెమినార్ ముగింపు కార్యక్రమం

**నల్లగొండ , జనవరి 8 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నల్గొండలో రెండు రోజుల ఇంటర్నేషనల్ సెమినార్ ముగింపు కార్యక్రమంలో భాగంగా, ముఖ్య అతిథిగా రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ కమిషనర్ కళాశాల విద్య జి యాదగిరి విచ్చేసి, సెమినార్ ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో రసాయన శాస్త్రానికి ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని విద్యార్థినీ విద్యార్థులకు విద్య ఉపాధి రంగాల్లో చాలా అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సెమినార్ కు సంబంధించిన సావనీయులను విడుదల చేయడం




జరిగింది. మరొక విశిష్ట అతిథి చండూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాట్లాడుతూ, ఈ రోజుల్లో విద్యార్థి, విద్యార్థినులు పరిశోధనా రంగం వైపు తమ ఆసక్తిని మల్లించాలని తద్వారా ఉపాధి అవకాశాలను చేజిక్కించుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. తమ కళాశాలలో ఇంటర్నేషనల్ నిర్వహించడం ఇదే ప్రథమమని దీనికి హాజరైనటువంటి అధ్యాపకులు అందరూ తమ విజ్ఞానాన్ని ఎంతో మెరుగుపరుచుకొని వెళ్తున్నారని తెలుపుతూ, ఈ సెమినార్ ఆర్గనైజర్స్ డాక్టర్ అమృత డాక్టర్ దయానంద్ ని అభినందించడం జరిగింది. అలాగే ఈ సినిమానగర్ సెమినార్ హాజరైనటువంటి వివిధ జిల్లాల నుంచి రాష్ట్రాల నుంచి వచ్చిన అధ్యాపకులకు సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రశాంతి,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మంజుల, డాక్టర్ వెంకటకృష్ణ, మల్లీశ్వరి, సునీత, అమరావతి, డాక్టర్ సాలయ్య, డాక్టర్ సుభాష్, డాక్టర్ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, రామ్ రెడ్డి, నవీల, భాగ్యలక్ష్మి, సంతోష్, కళాశాల గ్రంధాలయ కళాశాల గ్రంధాలయ శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ సుంకరి రాజా శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ సుంకరి రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న సంక్రాంతి సెలవుల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

### ఇండ్లకు తాళం వేసి వెళ్లే వారు తప్పనిసరిగా భద్రతా చర్యలు తీసుకోవాలి : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ, జనవరి 8 (వార్తా వేదిక సూర్య):** రాబోయే సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా జిల్లా ప్రజలు తమ స్వగ్రామాలకు, ఇతర పట్టణాలు, దూర ప్రాంతాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఇళ్లకు తాళం వేసి వెళ్లే సందర్భాల్లో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యాప్తంగా 24 గంటల పాటు నిరంతర పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రద్దీ ప్రాంతాలు, నిర్మానుష్య ప్రాంతాలు, ముఖ్యమైన ప్రభుత్వ, ప్రైవేట్ భవనాలు, ఆర్థిక సంస్థలు, అపార్ట్మెంట్లు, కాలనీల వద్ద పోలీస్ సిబ్బంది సందర్శిస్తూ, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని వెల్లడించారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

దొంగతనాల నివారణకు పోలీస్ శాఖ ప్రజలకు ఈ క్రింది సూచనలు చేస్తోంది

- ఇంటికి తాళం వేసి వెళ్లే ముందు తలుపులు, కిటికీలు సరిగా మూసివేశామా లేదా అని నిర్ధారించుకోవాలి.
- బంగారు, వెండి ఆభరణాలు, నగదు, ముఖ్యమైన పత్రాలను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్‌లో లేదా విశ్వసనీయ వ్యక్తుల వద్ద భద్రపరచుకోవాలి.
- ఇల్లు ఖాళీగా ఉందని అనుమానం రాకుండా టైమర్ లైట్లు ఏర్పాటు చేయాలి లేదా రాత్రివేళ కనీసం ఒక గదిలో లైట్ వెలిగేలా చూడాలి.
- ఇంటి ముందు పత్రికలు, పాలు, పార్సెల్స్ పేరుకుపోకుండా ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలి.
- సీసీటీవీ కెమెరాలు, అలారం సిస్టమ్స్ ఏర్పాటు చేయడం ద్వారా భద్రత మరింత మెరుగుపడుతుంది.



- సోషల్ మీడియాలో "ఊరికి వెళ్లాం", "ఇంట్లో లేను" వంటి వివరాలను బహిరంగంగా పోస్ట్ చేయడం నివారించాలి.
- పొరుగువారితో సమన్వయం కలిగి పరస్పరంగా ఇళ్లపై నిఘా ఉంచుకునేలా సహకరించాలి.
- తాళాలను తలుపుల దగ్గర, పూల కుండీలలో లేదా మ్యాట్స్ కింద దాచిపెట్టకూడదు.
- పనిమనుషులు, డ్రైవర్లు, అపరిచితుల వివరాలను సరిగా పరిశీలించి మాత్రమే ఇంట్లోకి అనుమతించాలి.
- ఇంటి చుట్టూ ఉన్న పొదలు, చెట్లు కత్తిరించి స్పష్టమైన విజిబిలిటీ ఉండేలా చూడాలి.
- మెయిన్ గేట్ లేదా ఇంటి ముందు సెన్సార్ లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా అనవసర ప్రవేశాలను అడ్డుకోవచ్చు.
- ఇంటి ముందు లేదా ఇంట్లోకి వెళ్లే దారుల్లో వాహనాలను ఎక్కువ రోజులు నిలిపి ఉంచకుండా జాగ్రత్త పడాలి.
- బంగారం కొనుగోలు, పండుగ షాపింగ్ వివరాలను బహిరంగంగా ప్రచారం చేయకుండా ఉండాలి.
- ఇంట్లో పనిచేసే వారి వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో వెరిఫికేషన్ చేయించుకోవాలి.
- ప్రయాణానికి ముందు ఇంటి ఫోటోలు, విలువైన వస్తువుల వివరాలను భద్రంగా నమోదు చేసుకుని ఉంచుకోవడం మంచిది.
- అపార్ట్మెంట్లు, కాలనీల్లో వాచ్‌మన్‌లను అప్రమత్తం చేసి గేట్లు సరిగా మూసేలా చూడాలి.
- అద్దె ఇళ్ల యజమానులు ఖాళీగా ఉన్న ఇళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- ఇంటి బయట గేటుకు ఎక్కువ రోజుల పాటు తాళం వేస్తే ఇంట్లో ఎవరూ లేరనే అనుమానం దొంగలకు కలగవచ్చునని గుర్తుంచుకోవాలి.


జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు చర్యలు, నైట్ పెట్రోలింగ్ కొనసాగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని, ఏదైనా అనుమానాస్పద సమాచారం గమనించిన వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ పై సూచనలు పాటిస్తూ, పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ, నల్లగొండ జిల్లాను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ విజ్ఞప్తి చేశారు.

# 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలి : సంతకాల సేకరణ

### 19న ప్రధానమంత్రికి కలెక్టర్ ద్వారా వినతి

**నల్లగొండ , జనవరి 8 (వార్తా వేదిక సూర్య):**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 19 న జిల్లా కలెక్టర్ ద్వారా ప్రధానమంత్రి కి పంపే వినతి పత్రంపై ఎఫ్సీఐ గోదాం హమాలీలతో సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. 4 లేబర్ కోడ్లను అమలు, విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లు, విబి-జి రామ్ జి చట్టం, బీమా రంగంలోనికి 100శాతం విదేశీ పెట్టుబడు లకు అనుమతి, అణు రంగంలోనికి ప్రవేట్ కంపెనీలకు అనుమతినిస్తూ చేసిన చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల హక్కులను కాలారాయడమే కాక, రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసిందని అన్నారు. ఒక వైపున ప్రజాసంక్షేమం వల్లిస్తూనే బీజేపీ పాలనలో కార్పొరేట్ సంస్థలకు రూ.16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చిందని ఆరోపించారు చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీ వంటి బడాపెట్టుబడి దారులకు కారుచౌకగా అమ్ముతున్నారని అన్నారు. అత్యంత ప్రమాదకరమైన 4 లేబర్ కోడ్లను అమలు, విద్యుత్ సవరణ చట్టం,



విత్తన బిల్లు, విబి-జి రామ్ జి చట్టం, బీమా రంగంలోనికి 100శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి, అణు రంగంలోనికి ప్రవేట్ కంపెనీలకు అనుమతినిస్తూ చట్టాలను చేశారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాలతో నల్లగొండ జిల్లాలో ఉన్న కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు తీవ్రంగా మేము నష్టపోతున్నారాని. నల్లగొండ జిల్లా గత 5 సం,,రాలలో కొంత కాలం కరువుతో అల్లాడుతున్నాము. ఎక్కువ మంది రైతాంగం విద్యుత్ పంపుసెట్లతోనే సేద్యం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ కార్మికులకు కొత్త చట్టంతో రాష్ట్ర ప్రభుత్వాలకు ముడిపెట్టడంతో వారు నిధులు కేటాయించకుంటే మరిన్ని పని దినాలను కోల్పోవలసి వస్తుంది. ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లుగా విభజన చేయడంతో పని గంటలు పెరగడం, కనీస వేతనం, సంక్షేమం, సామాజిక భద్రత లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.భారత ప్రభుత్వం చేసిన నిర్ణయాలను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వెంటనే పార్లమెంటులో చేసిన కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ ,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పల్లె నగేష్ ఎఫ్సీఐ హమాలీ యూనియన్ అధ్యక్షులు సుంకరబోయిన వెంకన్న పాలకూరి సైదులు నకరికంటి సత్తయ్య వట్టిపల్లి వెంకన్న నాగయ్య గణేష్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవు

### ఇటుకబట్టీల యాజమాన్యాలు, నిర్వహకులకు బాల కార్మిక చట్టాలపై అవగాహన

**నల్లగొండ , జనవరి 8 (వార్తా వేదిక సూర్య):**

జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ మరియు లేబర్ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇటుకబట్టీల యాజమాన్యాలు, నిర్వహకులతో అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ అధికారులు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు, జిల్లా పరిధిలోని ఇటుకబట్టీల యాజమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ రమేష్ మాట్లాడుతూ, 18 సంవత్సరాల లోపు పిల్లలను ఏ రూపంలో నైనా పనిలో పెట్టుకోవడం పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. బాలకార్మి కులను పనిలో పెట్టుకున్న యాజమాన్యాలపై బాల కార్మిక నిషేధ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటుకబట్టీలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు




చదువు, ఆరోగ్యం, భద్రత కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని పేర్కొంటూ, పిల్లలను పనిలో పెట్టకుండా ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. బాలకార్మికులను పనిలో పెట్టుకున్నట్లు సమాచారం అందిన పక్షంలో, పోలీస్ శాఖ, లేబర్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి సంబంధిత యాజమాన్యాలపై చైల్డ్ లేబర్ యాక్ట్, జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

జిల్లాలో బాలకార్మిక వ్యవస్థకు పూర్తిగా చెక్ పెట్టేందుకు ప్రజలు కూడా బాధ్యతగా సహకరించాలని, ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 1098 చైల్డ్‌లైన్ లేదా డయల్ 100



కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

పిల్లలు వెట్టి చాకిరీకి గురవుతున్నట్లు లేదా బాలకార్మికు లుగా పనిచేస్తున్నట్లు ఎక్కడైనా గమనించినట్లయితే, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని జిల్లా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ కృష్ణయ్య, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ అరుణ, వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారి హరిత, మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అరుంధతి, ఏ.హెచ్.టి.యూ ఎస్ఐ రంగారెడ్డి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 9 నుండి 18 వరకు జీపుజాతాలని జయప్రదం చెయ్యండి

### సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు

**నాంపల్లి, జనవరి08(వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల మండల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య మాట్లాడుతూ లేబర్ కోడ్స్, విబి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సంస్కరణ బిల్లుల రద్దుకై జరిగే దేశవాప్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని కార్మికులకి రైతులకి ప్రజలకి పిలుపునిచ్చారు గత 11 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాకుండా రాష్ట్ర హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది ఒక వైపు ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల



రాయితీలు ఇచ్చింది అని అన్నారు చివరకు ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని అంబానీ వంటి బడా పెట్టుబడి దారి లకు కట్టబెడుతుంది అని అన్నారు. అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లను అమలు విద్యుత్ సంస్కరణ చట్టం విత్తన బిల్లు విబి రామ్ జీ చట్టం భీమా రంగంలోని 100% విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇచ్చిందని వారు ఆందోళన చెందారు అణు రంగంలోకి ప్రవేటు కంపెనీలకు అనుమతిస్తూ అనుచట్టం చేయడం దుర్మార్గమని వారన్నారు. వీటికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ప్రజలు ప్రజాస్వామ్య వాదులు భాగస్వాములై దశలవారీగా జరిగే ఆందోళన కార్యక్రమంలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈనెల 19న జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శన సభకు పెద్ద ఎత్తున కార్మికులు రైతు కూలీలు ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు)మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య, జిపి కార్మికులు గాదెపాక రవితేజ, సిర్ర యాదయ్య, నాంపల్లి సత్తయ్య సైదులు వెంకటయ్య అరవింద్ తదితరులు పాల్గొన్నారుద.

# ఘనంగా శివ శివాని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మెగా ఫెస్ట్ ప్రారంభం

**హైదరాబాద్,జనవరి08(వార్త వేదిక సూర్య):**

శివ శివాని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ 27వ సమన్వయ్ 2026 రెండు రోజుల మెగా ఫెస్ట్ ఉల్లాసంగా ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నటుడు శుభలేఖ సుధాకర్, గౌరవ అతిథిగా శ్రీధర్ నందిరాజు, వైస్ ప్రెసిడెంట్ అండ్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డా. శైలేష్ సంపతి, వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి హాజరయ్యారు. వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్తాజ్ ఆఫ్ సమన్వయ్ ట్రోఫీని ఆవిష్కరించారు. రెండు రోజుల వేడుకల ముఖ్య ఉద్దేశం విద్యార్థుల్లో నిర్వహణ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సమన్వయము మొదలగునవి నేర్చుకునే అవకాశం ఈ మేనేజ్మెంట్ ఫెస్ట్ ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ మేనేజ్మెంట్ ఫెస్ట్ లో 3000 మంది విద్యార్థులు ఐదు రాష్ట్రాల నుంచి సుమారు వంద కళాశాలల నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా శుభలేఖ సుఖ సుధాకర్ మాట్లాడుతూ.. నేటి ప్రపంచం చాలా వేగంగా మార్పులు జరుగుతున్నాయని, యువత టెక్నికల్‌గా అడ్వాన్స్ గా ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఎంప్లాయిమెంట్ విధానం కూడా ఎన్నో మార్పులు వచ్చాయని.. బిజినెస్‌లో కూడా గణనీయమైన మార్పులు వచ్చాయని దీనికి అనుకూలంగా విద్యార్థులు తమ జీవిత విధానాన్ని మార్చుకోవాలని ఆయన సూచించారు. లీడర్ షిప్ అంటే పదవి కాదు అది ఒక మనస్తత్వమని, ఇతరులను ప్రేరేపించే మార్గం తీసుకురాగల సామర్థ్యమేనని? అలాంటి నాయకత్వమైన లక్షణాలను ప్రతి విద్యార్థి తనను తానుగా మార్చుకోవాలని తెలిపారు. శ్రీధర్ నందిరాజు (ఏవీపీ - జియో) మాట్లాడుతూ.. ఈ మేనేజ్‌మెంట్ ఫెస్ట్ విద్యార్థులకు తమ ప్రతిభను వెలికితీసే ఒక ముఖ్య వేదికగా నిలుస్తుందన్నారు. ఈవెంట్స్ లో విద్యార్థుల వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో అక్కట్టుకున్నాయి. సుమారు 13 రకాల ఈవెంట్స్ నిర్వహణలో మొదటి రోజు ఫార్మల్ ఈవెంట్స్, ఇన్ఫార్మల్ ఈవెంట్స్ మొదటి రౌండ్స్ జరిగాయి. రెండో రోజు అన్ని ఈవెంట్స్ ఫైనల్ రౌండ్స్ జరుగుతాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ అండ్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డా. శైలేష్ సంపతి, వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి, ఇంచార్జి డైరెక్టర్ డా. ఎన్ఆర్ కెఎస్ చక్రవర్తి, సమన్వయ్ కోఆర్డినేటర్లు డా. పవన్ పటేల్, మాధవ్ మూర్తి , డా. పి గౌరీ కుసుమ , డా. కామేశ్వరి, కార్తీక్, విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్**

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):** శంషాబాద్ సర్కిల్ పరిధిలోని మున్సిపల్ కార్మికుల సమస్యలను తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ప్రత్యక్షంగా వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులతో సమావేశమై వారి ఇబ్బందులను విన్నారు.



జిహెచ్ఎంసీలో విలీనమైన అన్ని విభాగాల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు జిహెచ్ఎంసి వేతనాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్న ఈ కాలంలో ఉదయం 5 గంటలకే కార్మికులు హాజరు వేసుకొని పనిచేయడం దారుణమని పేర్కొన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో అమలవుతున్నట్లుగా ఉదయం 5:30 నుంచి 6:30 గంటల మధ్య హాజరు వేసుకునే విధానాన్ని శంషాబాద్, జల్‌పల్లి, ఆదిభట్ల, బడంపేట్ సర్కిల్ పరిధిలో కూడా అమలు చేయాలని కోరారు.

అలాగే శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ (ఎస్ఎఫ్ఏ) కార్మికులకు జిహెచ్ఎంసి పరిధిలో ఇస్తున్న పెట్రోల్ అలవెన్స్‌ను ఇక్కడ కూడా అమలు చేయాలని, కార్మికులందరికీ జిహెచ్ఎంసి కార్పొరేషన్ పేరుతో గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే తెలంగాణ మున్సిపల్ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ అన్నెపు ప్రభు, శంషాబాద్ ఏఐటీయూసీ మండల సీనియర్ నాయకులు కామ్రేడ్ నర్రగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాండెడ్ సీసాల్లో కల్తీ మద్యం.. సగం ధరకే ఖరీదైన లిక్కర్ విక్రయం

**హైదరాబాద్‌లో కల్తీ మద్యం ముఠా గుట్టురట్టు - ఐదుగురు అరెస్ట్.. రూ. 8 లక్షల విలువైన మద్యం స్వాధీనం**

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):**

హైదరాబాద్ నగరంలో ఖరీదైన బ్రాండెడ్ మద్యం సీసాల్లో కల్తీ మద్యం నింపి సగం ధరకే విక్రయిస్తున్న ముఠాను ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి సుమారు రూ. 8 లక్షల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సరుకులో 139 నింపిన మద్యం బాటిళ్లు, 136 ఖాళీ సీసాలు, ఒక స్కూటీ ఉన్నాయి. ఖరీదైన బ్రాండ్ మద్యం బాటిళ్లలోని అసలు మద్యాన్ని తీసేసి, దాని స్థానంలో కల్తీ మద్యాన్ని నింపి విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది.



వివరాల్లోకి వెళ్తే.. గచ్చిబౌలి ఫ్లైఓవర్ సమీపంలోని ఇందిరానగర్ మార్గంలో ఎక్సైజ్ పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, స్కూటీపై వెళ్తున్న దేశిని ప్రకాశ్ గౌడ్, గద్వాల భరత్‌లను ఆపారు. వారి వద్ద 15 ఖరీదైన బ్రాండ్ మద్యం బాటిళ్లు లభించాయి. వాటిని పరిశీలించగా, సీసాల్లో కల్తీ మద్యం ఉన్నట్లు నిర్ధారణ అయింది. విచారణలో ప్రకాశ్ గౌడ్ తమ్ముడు అరవింద్ ఇంట్లో ఈ అక్రమ వ్యాపారం సాగుతున్నట్లు నిందితులు ఒప్పుకున్నారు. అనంతరం అరవింద్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా, ఒడిశాకు చెందిన బుచ్చిదేవ్ మహంతి ఈ కల్తీ మద్యం తయారీలో ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు వెల్లడైంది. పోలీసులు మహంతి ఇంటిపై దాడి చేసి అక్కడ 54 మద్యం బాటిళ్లను, ఈ దందాలో భాగస్వామి అయిన విక్రమ్ వద్ద మరో 24 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. రూ. 20 వేల విలువ చేసే ఖరీదైన మద్యం బాటిల్‌ను కల్తీ చేసి రూ. 10 వేలకే విక్రయిస్తున్నట్లు నిందితులు విచారణలో అంగీకరించారు. ఈ దాడిలో పాల్గొన్న డీటీఎఫ్ బృందాన్ని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ, డిప్యూటీ కమిషనర్ దశరథ్ అభినందించారు. నిందితులను, స్వాధీనం చేసుకున్న మద్యాన్ని తదుపరి విచారణ నిమిత్తం శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు.

# మీ సమస్య - మా బాధ్యత కార్యక్రమంలో ప్రజల ఆవేదన

**కిజ్రా ఎంక్లేవ్, హ్యాపీ హోం కాలనీల్లో ప్రజా సమస్యల వెల్లడి**

**మైలర్ దేవ్ పల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):**

మీ సమస్య – మా బాధ్యత, ప్రజలతో ప్రజల కోసం అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి వరకు కిజ్రా ఎంక్లేవ్, హ్యాపీ హోం కాలనీ పరిసర ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.

మురుగు నీటి పారుదల పైపులు, త్రాగునీటి పైప్‌లైన్లు వంటి ప్రజా అవసరాల పనులు పూర్తిగా ప్రభుత్వ ఖర్చుతో చేయాల్సి ఉండగా, కొంతమంది స్థానిక నాయకులు అధికారులకు తెలిసో తెలియకో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, డబ్బులు ఇవ్వని వారిని వేధిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అల్జాపూర్ రోడ్డులోని డాలర్ హిల్స్– కిజ్రా కాలనీ వైపు నివసించే ప్రజలకు త్రాగునీటి సరఫరా లైన్, మురుగు నీటి లైన్లు సక్రమంగా వేయకపోవడం వల్ల తరచూ రోడ్డును తవ్వి అవతల వైపు నుంచి కనెక్షన్ తీసుకోవాల్సి వస్తోందని తెలిపారు. కిజ్రా కాలనీ కమాన్ మరియు పాషా కాలనీ క్రాస్ వద్ద నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా డ్రైనేజీ లైన్ నిర్మించడంతో రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయని, స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. ఈ రోడ్డు పరిస్థితిపై గతంలో పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేకపోవడం నిరాశ కలిగిస్తోందని తెలిపారు.




అలాగే, పగలంతా కష్టపడి పనిచేసి అలసిపోయిన ప్రజలకు అర్ధరాత్రి త్రాగునీటి సరఫరా చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, రాత్రి బదులు ఉదయం తొలిపూట నీటి సరఫరా చేస్తే మంచిదని సూచించారు. ప్రజలు కట్టే పన్నులతో ప్రజా పనులు నిర్వహించాల్సి ఉండగా, నాయకులమని చెప్పుకునే కొందరు ప్రజల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేయడాన్ని తాము ముక్త కంఠంతో ఖండిస్తున్నామని స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, షేక్ ఆరిఫ్, సుమనలిని, బిందు, కృపాకర్, ఆశ్ఫాక్ అలీ, బాలాజీ, రఫీక్ తదితరులు తెలిపారు.




## విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**మోత్కూరు, జనవరి 08(వార్త వేదిక సూర్య):** విశ్రాంత ఉద్యోగుల సమస్యలను త్వరి తరగతిన పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి యమ గాని బుగ్గయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నాడు తెలంగాణ పెన్షనర్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి జిల్లాలో వెల్ నేస్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. విశ్రాంతి ఉద్యోగులు పెన్షనర్లకు సంబంధించిన లైఫ్ సర్టిఫికెట్ లను మార్చి 26 వరకు సమర్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు మెతుకు అంజయ్య, రాచర్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన జాస్ టాలెంటో ఫియోస్టా

**ఉత్సహంగా పాల్గొన్న విద్యార్థులు**

**విద్యార్థుల శక్తి నైపుణ్యాలను ప్రదర్శించే వేదిక అయిన జాస్ టాలెంట్ ఫియోస్టా**

**ప్రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్ పర్సన్ తీగల జయలక్ష్మి**

**భువనగిరి,జనవరి 08(వార్త వేదిక సూర్య):** నర్సరీ నుంచి హైస్కూల్ వరకు విద్యార్థుల ప్రత్యేక ప్రతిభలను వెలికితీసేలా 'జాస్ టాలెంటో ఫియెస్టా సుమంగళి ఫంక్షన్ హాల్ గురువారం రోజున అట్టహాసంగా ప్రారంభమయ్యాయి .ఈ సందర్భంగా ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ తీగల జయలక్ష్మి మాట్లాడుతూ కళలు, విజ్ఞానం, సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మకత, ఆలోచనా శక్తి వంటి నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం ఉన్నదని.



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభలను వెలుగొందించి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రముఖులు విచ్చేసి తిలకించారు. సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.



## శంషాబాద్ లేబర్ అడ్డా వద్ద ఇంద్రమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):** శంషాబాద్ సర్కిల్ పరిధిలో లేబర్ అడ్డ సమీపంలో ఇంద్రమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, శంషాబాద్ మండల ఏఐటీయూసీ అధ్యక్షులు అన్నెపు ప్రభు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి జటావత్ నరేష్ నాయక్ కలిసి శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావుకు వినతిపత్రం సమర్పించారు. శంషాబాద్ పట్టణ కేంద్రానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వలస వచ్చిన కార్మికులు అధిక సంఖ్యలో లేబర్ అడ్డాల వద్ద కూలీ పనుల కోసం వేచి ఉంటున్నారని వారు తెలిపారు. అయితే ప్రతిరోజూ పనులు దొరకక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ, ఒక్క పూట తినే పరిస్థితిలో జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో లేబర్ అడ్డాల సమీపంలో ఇంద్రమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేస్తే, పనులు దొరకని రోజుల్లో కార్మికులు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం కేవలం ఐదు రూపాయలకే భోజనం చేసి ఆకలితో ఉండకుండా జీవించగలుగుతారని తెలిపారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే క్యాంటీన్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు అనితతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





## వేల మంది విద్యార్థుల భవితకు బాటలు వేసిన గురువు దూస పోచయ్య మాస్టారు

**1985 నుంచి 2026 వరకు విద్యా సేవలు**

**పోచయ్య మాస్టారుకు శిష్యుల ఘనంగా సన్మానం**

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 08(వార్త వేదిక సూర్య):** ఎన్నో వేల మంది విద్యార్థి, విద్యార్థినులకు విద్యా బోధన చేసి వారిని ఉన్నత స్థాయికి చేర్చిన ఆదర్శ ఉపాధ్యాయులు దూస పోచయ్య మాస్టారు పదవి విరమణ చేశారు. 15 ఆగస్టు 1985లో ఉపాధ్యాయ వృత్తిని ప్రారంభించిన ఆయన, సుదీర్ఘంగా సుమారు నాలుగు దశాబ్దాల పాటు సేవలందించి 2026లో పదవీ విరమణ చేశారు.

ఉపాధ్యాయునిగా తన సేవా కాలంలో మొత్తం ఏడు పాఠశాలల్లో బోధన చేశారు. తూప్రాన్, నర్సింగ్, జగద్గీర్ గుట్ట, అల్వాల్ శిశు మందిర్, మహేశ్వరం అమీర్‌పేట్ ప్రాంతాల్లోని పాఠశాలల్లో విద్యాబోధన చేసి చివరిగా మీర్‌పేట్ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ చేశారు. జనవరి 7న నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమానికి ఆయన శిష్యులు పెద్ద సంఖ్యలో హాజరై, తమకు విద్యాబోధన చేసిన గురువును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్ఞాపికలు అందజేసి, మాస్టారు అందించిన సేవలను స్మరించుకున్నారు.దూస పోచయ్య మాస్టారు అందించిన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని విద్యార్థులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయన భార్య యాదమ్మ, కుమారుడు లక్ష్మీనారాయణ, కుమార్తె స్నేహతో పాటు కుటుంబ సభ్యులు, సహచర ఉపాధ్యాయులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.




## సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**మోత్కూరు, జనవరి 08(వార్త వేదిక సూర్య):** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేతికి వచ్చిన వరి పంటను వరి గొలుసులతో తయారు చేసిన





ప్రత్యేక కార్యక్రమాలతో లక్ష్మి అమ్మవారిని అలంకరించింది. అమ్మవారికి కొత్త బియ్యం, రాగులు జొన్నలు సద్దలు నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాత వస్తువులను భోగిమంటలలో వేశారు. ముగ్గులు, సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల కరస్పాండెంట్ బి. కవిత, ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి ఉపాధ్యాయులు నిలిగొండ సైదులు, కే రవీందర్ రెడ్డి, భాష వసీమా, సంపూర్ణ , స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో భాజపా సత్తా చాటాలి

**- భాజపా పట్టణ అధ్యక్షురాలు మంజులా రెడ్డి**

**మోత్కూరు, జనవరి 08(వార్త వేదిక సూర్య):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బాజపా మోత్కూరులో అన్ని స్థానాలలో పోటీచేసి సత్తా చాటాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజులారెడ్డి కోరారు. గురువారం నాడు భాజపా పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ



పథకాలను గడపగడపకు కార్యకర్తలు నాయకులు, తీసుకెళ్లి ప్రజలను చైతన్యం పర్చాలన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకునేలా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య, కొణతం నాగార్జున రెడ్డి జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ పోచం సోమయ్య కాంబోజు మహేందర్ పట్టణ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్ మరాటి విజయలక్ష్మి ముత్తినేని తిరుమలేష్ నాయకులు తీగల శ్రీధర్ గౌడ్, చేకూరి మల్లేష్, సజ్జనం మనోహర్, నల్ల మాసిరెడ్డి, వంగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత కార్యక్రమం చేపట్టిన సర్పంచ్ సామ సరస్వతి రాంరెడ్డి

**వలిగొండ, జనవరి 08(వార్త వేదిక సూర్య):** వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంలో ఉన్న చెత్తను గ్రామ సర్పంచ్ సామ సరస్వతి రాంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందితో గురువారం రోజున గ్రామంలోనీ పలు కాలనీలలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు చెత్తను గ్రామపంచాయతీకి సంబంధించిన వాహనంలో వేయాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలు గ్రామ పరిశుభ్రత లో భాగంగా నూతన పాలకవర్గానికి



ప్రజలు సహకరించాలని ,గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే గ్రామం అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బడక శ్రీనివాస్, సెక్రెటరీ లాలయ్య, గూడూరు సుగుణమ్మ ,యాదిరెడ్డి ,వాకిటి మంజుల, మచ్చేందర్ రెడ్డి, శ్యామల చైతన్య నాగిరెడ్డి, సోలిపురం బుచ్చిరెడ్డి, సామరాజేందర్ రెడ్డి, బత్తుల బిక్షపతి, వాకిటి కొండల్ రెడ్డి, నర్సిరెడ్డి , గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పదోవ తరగతి విద్యార్థులందరూ ఉన్నత మార్కులు సాధించాలి

**- బొలిశెట్టి జానకిరాములు**

**సికింద్రాబాద్, జనవరి 08(వార్త వేదిక సూర్య):** పదోవ తరగతి విద్యార్థులందరూ మంచిగా చదువుకోని ఉన్నత మార్కులు సాధించాలని అక్షర ఫౌండేషన్ చైర్ పర్సన్ బొలిశెట్టి జానకిరాములు అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా రాజీవ్ గాంధీ నగర్ సరూర్నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ సబ్జెక్ లో మెలకువలను సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించి విద్యార్థులందరూ పరీక్ష సమయంలో ఎ విధంగా ఉండాలి ఎలాంటి జాగ్రత్తలు పాటించాలని విద్యార్థులకు తెలియజేశారు.



అనంతరం ఆయనకు పాఠశాల గెటిటెడ్ హెడ్ మాస్టర్ గీతా స్వరూపరాణి ఘనంగా శాలవాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA · TELUGU DAILY



## ఈనెల 13న సంక్రాంతి ముగ్గుల పోటీలు

మోత్కూరు, జనవరి 08(వార్త వేదిక సూర్య): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజా భారతి సాహిత్య సంస్థ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ,వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రజాభారతి ప్రధాన కార్యదర్శి బయ్యని వెంకటేశ్వర్లు రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు ఓ.సత్య నాథ్ తెలిపారు. గురువారంనాడు మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పోటీలకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి నగదు బహుమతులు ప్రైజులు అందజేయనున్నట్లు మహిళలు, విద్యార్థులు ,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ"పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు ప్రజాభారతి కోశాధికారి వారాల యాదగిరి పూర్వ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తొర్ర ఉప్పలయ్య మర్రి జయశ్రీ, గాదె వెంకటేశ్వర్లు, పన్నాల శ్రీనివాస్ రెడ్డి ప్రజాభారతి సభ్యులు బయ్యని రాజు దర్శనం వెంకన్న, సజ్జనం మనోహర్ పోలినేని స్వామి రాయుడు, కోక బి.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ కోక బిక్షం చేతరాశి వెంకన్న అశోక్, ఆర్. ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మీద ఒత్తిడి చేయకుండా ఎందుకు మౌనంగా ఉన్నట్లు?

**- టెలీమెట్రీల ఏర్పాటు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి పట్ల మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజం**



హైదరాబాద్,జనవరి 08(వార్త వేదిక సూర్య): కృష్ణా జలాల వినియోగ లెక్కలు తేల్చేందుకు గాను టెలిమెట్రీల కోసం కేటాయించిన రూ. 4.18 కోట్ల నిధులను కెఆర్ఎంబి దారి మళ్లిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం చోద్యం చూడటం సిగ్గుచేటు. ఉద్దేశపూర్వకంగానే టెలిమెట్రీల ఏర్పాటు ప్రక్రియను ఆలస్యం చేస్తూ, కృష్ణా జలాల ఏపీ అక్రమ వినియోగానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం దుర్మార్గం.జూన్ 2016లో జరిగిన కెఆర్ఎంబి సమావేశ నిర్ణయం ప్రకారం మొదటి దశలో 18 చోట్ల టెలిమెట్రి పరికరాలు ఏర్పాటు చేయగా, రెండో దశలో ఇంకా 9 చోట్ల ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు అమలు కాకపోవడం దురదృష్టకరం.

కెఆర్ఎంబి నిర్ణయం ధిక్కరిస్తూ టెలీమెట్రి ఏర్పాటు కోసం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంటే ఏపీ ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయలేదు? ఎందుకు ఏపీ మీద ఒత్తిడి చేయకుండా మౌనంగా ఉన్నట్లు? కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడాల్సిన కెఆర్ఎంబి, రాష్ట్ర ప్రభుత్వ అలసత్వాన్ని ఆసరాగా చేసుకొని తెలంగాణకు అన్యాయం చేస్తుంటే ఎందుకు స్పందించడం లేదు? తెలంగాణ, ఏపీ, కేంద్రంలోని బీజేపీ.. మూడు కలిసి టెలీమెట్రీల ఏర్పాటును నిర్లక్ష్యం చేస్తూ, తెలంగాణకు తీరని అన్యాయం చేస్తున్నాయి. టెలీమెట్రి ఏర్పాటు చేస్తున్నాం అని ప్రచారం చేసుకోవడమే తప్ప రెండేళ్ల నుండి కేంద్రం చేసింది ఏం లేదు.

సబ్ జ్యూడిస్ అని సాకులు చెప్పే కేంద్రానికి, సుప్రీం కోర్టులో కేసు ఉన్నప్పటికీ కేసీఆర్ గారు 18 చోట్ల టెలీమెట్రిలు ఏర్పాటు చేసిన విషయం గుర్తు లేదా? పోలవరం నల్లమల సాగర్ విషయంలో మొద్దు నిద్ర ప్రదర్శించినట్లు గానే, టెలిమెట్రిల ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయం. రూ. 4.18 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులను వెంటనే రికవరి అయ్యేలా చేసి, టెలిమెట్రిల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసేందుకు కృషి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం. కేవలం లేఖలు రాస్తూ కాలయాపన చేయకుండా, నిధులు మళ్లించిన ఐఖీఓః పై కేంద్ర ప్రభుత్వానికి పిర్యాదు చేయాలని సూచిస్తున్నాం.

## కేజీబీవీ టెండర్లలో రూ.100 కోట్ల కుంభకోణం

- తక్షణమే సీబీఐ, న్యాయ విచారణ జరపాలి
- బీఆర్ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగబాలు

హైదరాబాద్,జనవరి 08(వార్త వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అవినీతి పాలన కొనసాగుతోందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగబాలు తీవ్రంగా ఆరోపించారు. ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీ) సంబంధిత టెండర్లలో సుమారు రూ.100 కోట్ల మేర కుంభకోణం జరిగినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా వెల్లడవుతోందన్నారు.

పేద, దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల బాలికల విద్య, భద్రత, భవిష్యత్తును పణంగా పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం కేజీబీవీలను అవినీతి అడ్డాగా మార్చిందని మండిపడ్డారు. టెండర్ల





కేటాయింపులో పారదర్శకత లేకుండా, నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ, అధికార పార్టీకి అనుబంధంగా ఉన్న కాంట్రాక్టర్లకే కోట్ల రూపాయల పనులు కట్టబెట్టారని ఆరోపించారు.

భోజన సరఫరా,హాస్టల్ వసతులు, ప్రతి అంశంలోనూ నాణ్యత లేని సరుకులు బాలికల ఆరోగ్యం, విద్య తీవ్రంగా దెబ్బతింటోందని తెలిపారు. ఇది కేవలం ఆర్థిక అవినీతి మాత్రమే కాకుండా, బాలికలపై చేసిన నేరమని అన్నారు. కేజీబీవీ టెండర్లలో జరిగిన రూ.100 కోట్ల కుంభకోణంపై తక్షణమే సీబీఐ లేదా హైకోర్టు పర్యవేక్షణలో న్యాయ విచారణ జరిపించి, ఇందులో భాగస్వాములైన ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు, కాంట్రాక్టర్లు అందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కుంభకోణాన్ని ప్రభుత్వం వెంటనే వెలుగులోకి తేల్చకపోతే, బీఆర్ఎస్వి తరపున రాష్ట్రవ్యాప్తంగా కేజీబీవీల వద్ద ఆందోళనలు, ధర్నాలు, రోడ్డుపై పోరాటాలు చేపడతామని తుంగబాలు గారు హెచ్చరించారు. బాలికల విద్యను దోపిడీకి గురిచేసే ఏ ప్రభుత్వాన్నైనా బీఆర్ఎస్వి ప్రశ్నిస్తుందని స్పష్టం చేశారు.

## తెలంగాణ సీఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన హిమాచల్ ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి బృందం

హైదరాబాద్,జనవరి 08(వార్త వేదిక సూర్య): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని హిమాచల్ ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ కుమార్ బృందం గురువారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సమావేశంలో విద్యా శాఖ కమిషనర్ యోగితా రాణా, పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో తీసుకువస్తున్న సంస్కరణలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు వివరాలను హిమాచల్ ప్రదేశ్ మంత్రికి సీఎం రేవంత్ వివరించారు.

25 ఎకరాల సువిశాల స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఒకే చోట మినీ యూనివర్సిటీ తరహాలో 200 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు చెప్పిన సీఎం. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ తరహాలో త్వరలో తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకు రానున్నట్లు, ఇందుకు సంబంధించి ఒక కమిటీని నియమించామని, త్వరలోనే పాలసీని తీసుకువస్తామన్న ముఖ్యమంత్రి తెలిపారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేసేందుకు వీలుగా





ప్రీ ప్రైమరీ విద్య అందించే విధానం అమలు చేయనున్నట్టు మంత్రికి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రీ ప్రైమరీ చిన్నారులను పాఠశాలలకు తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యాన్ని కల్పించే యోచన చేస్తున్నట్లు తెలిపిన సీఎం

రాష్ట్రంలో ఐటిఐ లను ఏటీసీలుగా తీర్చిదిద్దుతున్నట్టు, ప్రతి నియోజకవర్గంలో ఏటీసీ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్టు, మల్లెపల్లి ఐటీసీని సందర్శించాలని హిమాచల్ ప్రదేశ్ మంత్రి కి రేవంత్ సూచించారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పైన హిమాచల్ ప్రదేశ్ మంత్రి ఆసక్తి చూపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు సంబంధించిన సమగ్ర నివేదిక ను తమకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్ఠతకు ముఖ్యమంత్రి విజన్ ను హిమాచల్ ప్రదేశ్ విద్యా శాఖ మంత్రి రోహిత్ కుమార్ అభినందించారు.

## బాక్రానంగల్ ఎక్కడుందో కూడా తెలియని అజ్ఞాని రేవంత్ రెడ్డి

- ఎగవేతలు ..కూల్చివేతలు.. పేల్చివేతలు
- తెలంగాణ భవన్లో జరిగిన కొల్లాపూర్ నియోజక వర్గ చేరికల సమావేశంలో కేటీఆర్

హైదరాబాద్,జనవరి 08(వార్త వేదిక సూర్య):

మంత్రి జూపల్లి కృష్ణారావు అదిలాబాదులో గత ఏడాది చాలా స్పష్టంగా చెప్పాడు. కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ తిరిగి వస్తుందో రాదో తెలియదు నేను కూడా గెలుస్తానో లేదో తెలియదు అన్నారు. కృష్ణారావు ని ఎట్టి పరిస్థితుల్లో గెలిపించబోమని కొల్లాపూర్ ప్రజలు మాత్రం ఇప్పటికే నిర్ణయించుకున్నారు. ఇదే కృష్ణారావు మా పార్టీలో ఉన్నప్పుడు కేసీఆర్ గురించి ఎంత గొప్పగా మాట్లాడారు అందరికీ తెలుసు. అట్లాంటిది రేవంత్ రెడ్డిని సంతృప్తి పరచడానికి అడ్డగోలుగా మాట్లాడుతున్నారు.

తన మంత్రి పదవి కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డిని ఇంద్రుడు చంద్రుడు అంటున్నాడు. అవకాశవాదంతో కాంగ్రెస్లోకి పోయిన నాయకుడు జూపల్లి కృష్ణారావు. మంత్రి జూపల్లి కృష్ణారావు అరాచకాలను ఎదుర్కొని మరి పంచాయతీ ఎన్నికల్లో కొల్లాపూర్ లో గట్టిగా గెలిచాము.

కాంగ్రెస్ పార్టీ గురించి చెప్పాలి అంటే మూడు ముక్కల్లో?ఎగవేతలు కూల్చివేతలు పేల్చివేతలు తప్ప చేసింది ఏమీ లేదు.ఒకవైపు ఆరు గ్యారెంటీలను ఎగవేస్తూ?హైడ్రా వంటి అరాచక విధానాలతో ఇండ్లను కూల్చివేస్తూ చెక్ డాంలను పేల్చి వేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్. చెక్ డాములు కట్టేచోట పేల్చివేతలకు పాల్పడుతున్న ఏకైక దరిద్రపుగొట్టు ప్రభుత్వం ప్రపంచంలో కాంగ్రెస్ ఒకటే ఉంటుంది.



పాలమూరు ప్రాజెక్టును పండబెట్టి రైతులను తొక్కుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కేవలం తన పాత బాస్ కి కోపం వస్తుందని ఏకైక ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి పాలమూరును పట్టించుకోవడం లేదు. తెలంగాణలోని ఏ ప్రాంతం ఏ బేసిన్ లో ఉందో తెలవని ముఖ్యమంత్రితోని మాకు నీటి పాఠాలు అవసరం లేదు. రేవంత్ రెడ్డి బాక్రానంగల్ ఎక్కడుందో కూడా తెలియని అజ్ఞాని. నదుల గురించి నీళ్ల గురించి ప్రాజెక్టుల గురించి కనీస అవగాహన లేని రేవంత్ రెడ్డి కేసీఆర్ కి నీటి పాఠాలు చెప్తా అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అరాచకాల నుంచి తెలంగాణను కాపాడుకోవాలి అంటే కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలి. ఇందుకోసం పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేయాలి. రేపు రాబోయే మున్సిపల్ ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో గట్టిగా కొట్లాడి గెలవాలి.

రాష్ట్రంలో రైతన్నల పరిస్థితి చాలా దారుణంగా తయారయింది. వ్యవసాయ దారులకు ఇచ్చే అన్ని పథకాలను కాంగ్రెస్ ఆపివేసింది. మేము 11 సార్లు రైతు భరోసా ఇస్తే కాంగ్రెస్ పార్టీ ఒక్కటే సారి ఇచ్చి చేతులు దులుపుకుంది. ఈరోజు యూరియా గురించి అడిగితే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.షాపుల్లో లేని యూరియాను మొబైల్ యాప్స్ తో ఇస్తామని చెప్తుంది. కొత్తగా యూరియా కార్డ్ అంటూ నాటకం మొదలుపెట్టింది. రైతన్నలకు యూరియా దొరకక లైన్లో నిలబడి యుద్ధాలు చేసుకునే పరిస్థితి వచ్చింది. చెప్పులు లైన్లో పెట్టి కుటుంబమంతా ఒక్క బస్తా యూరియా కోసం నిలబడుతున్నది. గ్యారంటీ కార్డులకే దిక్కులేదు కొత్తగా యూరియా కార్డుతో ఇచ్చి కాంగ్రెస్ ఏం చేస్తుంది? రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాలు క్రాప్ హాలిడేలు ప్రారంభమయ్యాయి. గతంలో మా ప్రభుత్వం లో యూరియా కోసం కుస్తీ లేదు విత్తనాల కోసం పోటీ లేదు కరెంటు కష్టాలు లేవు క్రాప్ హాలిడేలు లేవు.

## మంచిగ సదువుకోండి బిడ్డ!

- పేద విద్యార్థుల చదువులకు ఆర్థిక సాయం..
- మరోసారి దాతృత్వాన్ని చాటుకున్న కేసీఆర్
- ప్రమాద వశాత్తూ తండ్రులను కోల్పోయిన ఇద్దరు బడుగు బిడ్డలకు కేసీఆర్ భరోసా..
- బీటెక్ ఇంజనీరింగ్ చదువు పూర్తి కోర్సుకు ఫీజు చెల్లింపు.. విడివిడిగా చెక్కులు అందజేత

హైదరాబాద్,జనవరి 08(వార్త వేదిక సూర్య): విద్యుత్ ప్రమాదంలో ఇటీవల మరణించిన ఎర్రవెల్లి గ్రామ నివాసి పేద రైతు చిన్రాజు సత్తయ్య కుమారుడు, స్థానిక ఇంజనీరింగ్ కాలేజీలో బి టెక్ చదువుతున్న నవీన్, అదే గ్రామానికి చెందిన, ప్రమాద వశాత్తూ కొన్ని సంవత్సరాల క్రితం మరణించిన,మరో పేద రైతు పెద్దోళ్ల సాయిలు కొడుకు, బి టెక్ చదువుతున్న అజయ్., లను చేరదీసి వారి ఇంజనీరింగ్ చదువు పూర్తికాలపు ఫీజులను బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ చెల్లించారు. వారికి అవసరమయ్యే పుస్తకాలు, కంప్యూటర్ ల కోసం కూడా ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు వారికి



విడి విడి గా చెక్కులు అందించారు.

"కష్టపడి మంచిగ చదువుకోండి బిడ్డా.. మీరు కష్టపడి గొప్ప స్థాయిని చేరుకోవాలె. మీరు.. ఫీజులకోసం భయపడొద్దు. యే సమస్య వచ్చినా నేనున్న.." అంటూ భరోసా నిస్తూ కేసీఆర్ ఆశీర్వదించారు. కాగా.. విద్యుత్ ప్రమాదంలో మరణించిన చిన్రాజు సత్తయ్య కుటుంబానికి సంబంధిత



విద్యుత్ శాఖ నుంచి చట్టపరంగా అందే ఆర్థిక తదితర సాయం గురించి పర్యవేక్షించి వారికి న్యాయం జరిగేలా చూడాలని తన వ్యక్తిగత కార్యదర్శి నాగేందర్ రెడ్డిని కేసీఆర్ ఆదేశించారు.

కాగా... కుటుంబ పెద్దను కోల్పోయిన తమను గుర్తించి, ఆదరించి, ఆర్థికంగా ఆదుకుని, తమ పిల్లల చదువు, భవిష్యత్తు గురించి ఆలోచన చేసిన కేసీఆర్ గారికి, పిల్లల తల్లులు చేతులెత్తి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. తమ చదువుకోసం భరోసాగా నిలిచిన కేసీఆర్ కి ఎర్రవెల్లి గ్రామానికి చెందిన పేద విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో వరంగల్‌కు చేసిందేమీ లేదు...

**బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు విమర్శ**

వరంగల్,జనవరి 08(వార్త వేదిక సూర్య): వరంగల్‌లోని దివ్య భద్రకాళి అమ్మవారి ఆశీర్వాదం పొందడం వల్ల గొప్ప ఆధ్యాత్మిక శక్తి లభించింది. పార్టీ ప్రయాణానికి ఇది ఒక ఆశీర్వాదంలా భావిస్తున్నాను అని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామ్ చంద్రర్ రావు అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణకు అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించింది. కానీ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలను తప్పుదోవ పట్టించేలా కేంద్రం చేసిన అభివృద్ధి పనులపై తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తోంది.

గత పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో వరంగల్‌కు చేసిందేమీ లేదు. హన్మకొండ, వరంగల్‌తో పాటు జిల్లా పరిధిలోని కార్పొరేషన్లకు కూడా ఏ విధమైన అభివృద్ధి పనులు జరగలేదు. బీజేపీ తరపున ఇక్కడి నుంచి ఒక్క ఎంపీ కూడా లేకపోయినా, కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లతో వరంగల్ అభివృద్ధికి కృషి చేసింది. కేఎంసీలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, ములుగు సమ్మక్క-సారక్క ట్రైబల్ యూనివర్సిటీ ప్రారంభం కూడా కేంద్ర ప్రభుత్వ నిధుల వల్లనే సాధ్యం అయ్యాయి. ఈ యూనివర్సిటీలో కోర్సులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి.

కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం కూడా చకచకా జరుగుతున్నది. త్వరలోనే కాజీపేట రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో రైలు కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభమవుతుంది.

మన తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం భూములపై ఆధారపడే పనిచేస్తోంది. ప్రభుత్వ భూములను అప్పనంగా అమ్మడం, కబ్జాకోరుగా మారడం జరిగింది. వరంగల్ సిటీ మాస్టర్ ప్లాన్ ప్రకారం వరంగల్‌లో 4 వేల కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది. కానీ, అసలు ఏ పని మొదలుపెట్టలేదు.

కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే వరంగల్ అభివృద్ధి జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒరిగిందేమీ లేదు. తెలంగాణలో ప్రసిద్ధ కాకతీయ విశ్వవిద్యాలయంలో సరిపడా ప్రొఫెసర్లు, లెక్చరర్లు లేరు. అయితే ఈ యూనివర్సిటీ



భూములపై రాష్ట్ర ప్రభుత్వం కన్నేసి, భూములు అమ్ముకునేందుకు కుట్ర చేస్తున్నది. గతంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రాష్ట్ర ప్రభుత్వం సుమారు 100 ఎకరాల భూమిని ఇండస్ట్రీలకు, రియల్ ఎస్టేట్ కోసం ఇచ్చే ప్రయత్నం చేసింది.

నిన్న హైదరాబాద్ మౌలానా ఉర్దూ యూనివర్సిటీలో వేల కోట్ల విలువైన 50 ఎకరాల స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం స్వాధీనం చేసుకోవాలనుకుంది. ఉస్మానియా యూనివర్సిటీకి వెయ్యి కోట్ల నిధులు ఇస్తున్నామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. కానీ, కనీసం వెయ్యి రూపాయలు కూడా ఇవ్వలేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం భూముల అమ్మకంపై ఆధారపడే విధంగా రాష్ట్రాన్ని నడిపే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే మన భూములు, విశ్వవిద్యాలయ భూములు జాగ్రత్తగా కాపాడుకోవాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు, కానీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రమాదకర స్థాయికి తీసుకెళ్లింది. ఈ ప్రభుత్వానికి నేను ఒకటే అడుగుతాను. మొన్న అసెంబ్లీలో జరిగిందేమిటో ప్రజలందరూ గమనించారు. అసెంబ్లీలో ప్రజాసమస్యలపై సమగ్రంగా, సమర్థవంతంగా చర్చ జరిగిందిలేదు. ప్రతిపక్ష పార్టీ నాయకుడు కేసీఆర్ గారు , ఓటీపీ లాగా ఇలా వచ్చి.. అలా మాయమైపోయారు. అసెంబ్లీలో చర్చల కంటే.. ప్రజల ధనాన్ని, సమయాన్ని, మన సమయాన్ని వృథా చేశారు.

అసలు ప్రజలకు అవసరమైన అంశాలపై చర్చ చేయలేదు. భూముల కబ్జా, రైతు బంధు బంద్, విద్యార్థులకు నిరుద్యోగ భృతి, విద్యా సంస్థలకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్పిటళ్లకు ఆరోగ్యశ్రీ బకాయిలు – ఈ అంశాల్లో దేనిపైనా అయినా చర్చించారా అంటే లేదు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో, మున్సిపాలిటీలలో భారతీయ జనతా పార్టీని గెలిపించాలని, ప్రజలకు అభివృద్ధికి సరిగ్గా అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. అమృత్ స్కీమ్స్, స్మార్ట్ సిటీలు, హృదయ్ స్కీమ్స్‌తో పాటు వివిధ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ద్వారా వేలకోట్ల నిధులు కేటాయించింది. వీటిద్వారా మున్సిపాలిటీలను సమర్థవంతంగా అభివృద్ధి చేస్తోంది.

అదేవిధంగా, మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ పూర్తిచేసి, హ్యాండ్‌ఓవర్ చేస్తే, ఇక్కడ బ్రహ్మాండమైన ఎయిర్ పోర్టు నిర్మాణం చేసుకోవచ్చు. ఇది వరంగల్, పరిసర ప్రాంతాల నుంచి విదేశాలకు వెళ్లే ప్రజలకు, ఇతర ప్రాంతాల ప్రజలకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది.

గోదావరి, కృష్ణా నదుల విషయంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య సమస్యలు కొనసాగుతున్నాయి. ఈ సమస్యను సుప్రీం కోర్ట్, అపెక్స్ కౌన్సిల్, ఇంటర్ స్టేట్ డిస్ప్యూట్ కౌన్సిల్ స్థాయిల్లో చర్చలు జరగడం ద్వారా పరిష్కరించడానికి ప్రయత్నం జరుగుతోంది. గతంలో కృష్ణా నది నీటివాటాలో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటా కన్నా చాలా తక్కువగా కేవలం 299 టీఎంసీలే సరిపోతాయని కేసీఆర్ స్వయంగా అంగీకరించారు.

తెలంగాణ రైతుల హక్కులను కాపాడాల్సిన సమయంలో, రాష్ట్రానికి అన్యాయం జరిగేలా సంతకం పెట్టారు. ఇదే ఈరోజు కొనసాగుతున్న కృష్ణా నీటి అన్యాయానికి ప్రధాన కారణం. రాబోయే రోజుల్లో భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సమావేశాలు, కార్యకర్తల సమావేశాలు, మీడియా సమావేశాలు నిర్వహించనున్నాం. తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేసిన అన్యాయం, మోసం ఏమిటో ? వాస్తవాలతో సహా ప్రజల ముందుకు తీసుకువెళ్తాం. ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తాం.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**